

## పక్కా సమాచారంతోనే

# కుంబింగ్..

**రెండు చోట్ల ఎన్‌కౌంటర్‌లో.. మృతి చెందింది 22మంది..**
**ఒక జవాన్.. బస్తర్ ఐజి పి సుందర్ రాజన్ వెల్లడి..**

**జమ్మికుంట/హుజురాబాద్,ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా ఆ ప్రాంతంలోని మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలవాలని, పౌరజీవనం కొనసాగించాలని ఎన్ని మార్లు వారికి విజ్ఞప్తులు చేసిన సర్కారు అధేశాలను పెడచెవిన పెట్టిన మావోయిస్టులు అనేక ఎదురు కాల్పుల్లో.. పెద్ద సంఖ్యలో మృతి చెందగా, కొంత మంది లొంగిపోయారని, గురువారం దంతెవాడ సుక్మా జిల్లాల సరిహద్దుల్లోని ఆంద్రి అటవి ప్రాంతంలో, కాంకేర్ జిల్లాలోని..

2లో..




# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 22, మార్చి 2025 | 16 పేజీలు


# జీ హుజూర్

**రాజకీయ పోస్టింగులకు సర్వం సిద్ధం • ఖాకీల బదిలీల్లో వారిదే పెద్దన్న పాత్ర**



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం బిఆర్ఎస్ హయంలో ఖాకీల బదిలీలు, పోస్టింగ్స్ లో రాజకీయ నాయకులు పెద్దన్న పాత్ర పోషించేవారు.. మంచి ఆదాయం ఉన్నా "లా అండ్ ఆర్డర్" పోస్టింగ్ కావాలంటే అప్పటి స్థానిక ప్రజాప్రతినిధులకు భారీగా ముడుపులు చెల్లించాల్సి వచ్చేది...నేతలు లేఖలు ఇచ్చినవారికే పోస్టింగ్‌లు దక్కేవి. కరీంనగర్ కమిషనరేట్ లో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు రాజకీయ బదిలీలకు పోలీస్ శాఖలో తావు లేకుండా అప్పటి సిపి అభిషేక్ మోహంతి చేశాడు.. కానీ ఆయన బదిలీ తరువాత మళ్ళీ రాజకీయ నేతల ఇండ్ల దగ్గర పోస్టింగులు,బదిలీల కోసం ఖాకీలు క్యూ కడుతున్నట్లు సమాచారం.. రాజకీయ బదిలీలు,పోస్టింగ్స్ పై కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఏం విధంగా స్పందిస్తారో అనే చర్చ కూడా పోలీస్ శాఖలో కొనసాగుతుంది...



2లో..

**బదిలీ,పోస్టింగ్స్‌లో ఎవరి హస్తం:**
కరీంనగర్ నియోజకవర్గం లో ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉండటంతో మోహంతి సమయంలో రాజకీయ పైరవీలు లేకపోవడంతో సమర్థులైన అధికారులకు పోస్టింగులు ఇచ్చారు. ఇక మానకొండూరు, చొప్పదండి నియోజకవర్గాల్లో మాత్రం స్థానిక ఎమ్మెల్యేలు వారికి నచ్చిన వారికి పోస్టింగులు దక్కేలా చేసుకున్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే మాత్రం ఒక అడుగు ముందుకు వేసి తమ వర్గ అధికారులకే పోస్టింగ్ లు ఇస్తామని బాహాటంగా ప్రకటించేశారు. అప్పటినుంచి తన ఉనికి కాపాడుకోవడానికి పోస్టింగ్‌ల విషయంలో అవసరమైతే మంత్రి చేత సిఫారసు చేయించుకుంటూ పంతం నెగ్గించుకున్నారు. ఇక హుజూరాబాద్ నియోజక వర్గంలో కూడా బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండటంతో అక్కడ కూడా పెద్దగా రాజకీయ ఒత్తిడి ఖాకీల పోస్టింగుల్లో కనిపించలేదు అని చెప్పుకోవచ్చు..



## ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను

# వ్యవసాయానికి అనుసంధానిస్తాం

**సాగును లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం**
**ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని ప్రభాతవార్త :** ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వ్యవసాయానికి అనుసంధానించి సాగును మరింత లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో జర్మనీ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఫెడరల్ మినిస్ట్రీ ఏషియా హెడ్ రెబెకా రిడ్డర్ ఆధ్వర్యంలో జర్మనీ ప్రభుత్వ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌తో అన్ని రంగాల పరిశ్రమలను అనుసంధానించేందుకు ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. రాష్ట్రంలో సుమారు 55 శాతం నుంచి 60 శాతం మంది ప్రజలు వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమలపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు.

2లో..



2లో..

# కల్వల ప్రాజెక్టుకు గండి..

## రైతుల కన్నీళ్లు తుడిచేది ఎవరు..?

**పంటలు ఎండిపోకుండా కాపాడండి.. రైతుల మొర**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం, వీణవంక మండలాలను ఆనుకుని ఉన్న కల్వల ప్రాజెక్టుకు గత మూడు రోజుల క్రితం గండి పడడంతో, సుమారు 3000 ఎకరాలలో వేసిన వరిపంట ఎండిపోయే ప్రమాదం ఏర్పడింది. ఈ కల్వల ప్రాజెక్టును 1970లో అప్పటి ప్రభుత్వం నిర్మించింది. శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలో దీని పారకం అధికంగా ఉంటుంది. తెలుగు దేశం పార్టీ హాయాంలో ఈ ప్రాజెక్టుకు అధిక వర్షాల వల్ల గండిపడడంతో, ఆనాడు మంత్రిగా ఉన్న ముద్దసాని దామోదర్ రెడ్డి సహకారంతో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసారు. ఒకనాడు సైదాపూర్, హుస్నాబాద్ మండలాల పరిధిలోని కొంత భాగం వరకు ఈ ప్రాజెక్టు నీరు అందేవి. అలాంటిది రెండేళ్ల క్రితం ఈ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున గండి పడడంతో ఈ ప్రాంత రైతులు తాత్కలికంగా మత్తడి ఎగువ భాగాన తూముల ద్వారా పంట పొలాలకు నీరు అందేలా, ఈ ప్రాంత రైతులు రింగ్ బాండ్ కట్టలు నిర్మించుకున్నారు. గత నాలుగు నెలల క్రితమే ప్రాజెక్టులోకి ఎస్సారెస్పి ప్రధాన కాల్వల నుండి గేట్లు తెరచి, ప్రాజెక్టులోకి నీళ్ల విడుదల చేసారు.

# జీ హుజూర్

మొదటి పేజి తరువాయి..

అయితే సిపి మోహంతి బదిలీ కావడం, గౌస్ ఆలం బాధ్యతలు చేపట్టడంతో తిరిగి రాజకీయ పైరవీలు మొదలైనట్లు చర్చ జరుగుతుంది. దానికి అద్దం పడుతూ గురువారం రాత్రి ఎస్ఐల బదిలీలు హటాత్తుగా జరగడం కరీంనగర్ జిల్లాలో చర్చకు దారి తీసింది. మరికొన్ని బదిలీలు కూడా ఉంటాయని ఎస్ఐలతో పాటు ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లా బదిలీలు జరుగుతాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటికే కొందరు పోలీస్ అధికారులు నేతల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తుండగా, మరి కొందరు ఏకంగా మాట తీసుకొని పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్నారు. సర్వసాధారణంగా జిల్లా ఉన్నతాధికారులు మారినప్పుడల్లా అధికారుల బదిలీలు జరుగుతుండటం, ఒకప్పుడు సాదారణమే అయినప్పటికీ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాటికి గుడ్ బై చెప్పి లేఖల సిద్ధాంతానికి పెద్దపీట వేశారు. తిరిగి గత ప్రభుత్వ హాయంలో జరిగిన లేఖల పైరవీలకు ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీ నేతలే వంత పాడుతూ అనుకూలమైన వారికి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలుస్తుంది. దీనికి ప్రస్తుత జిల్లా మంత్రి ఒకరు చక్రం తిప్పుతున్నట్లు సమాచారం. మంత్రి నియోజకవర్గానికి అనుకొని ఉన్న మరో రెండు నియోజకవర్గాల్లో కూడా తనకు అనుకూలంగా ఉన్నవారికే పోస్టింగ్స్ ఇవ్వాలని పట్టుబట్టి బదిలీలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

నేతల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్న అధికారులు గత ప్రభుత్వ హాయంలోనూ పోస్టింగ్ లు నిర్వహించి, అదే ఒరవడి కొనసాగిస్తూ ఉన్నారు. పోస్టింగులు దక్కించుకునేందుకు నిజాయితీ కొలమానంగా ఉన్న అధికారులు తిరిగి లూప్ లైన్ లోనే నాటి నుంచి నేటి కొనసాగుతుండటం విశేషం.. అధికారులు మారినప్పుడల్లా తమకు అవకాశం దక్కుతుందని ఎదురుచూసే అధికారులు లేకపోలేదు. ఏది ఏమైనా నిజాయితీ గల అధికారులు పోస్టింగులు దక్కించుకునేందుకు లీడర్లు చుట్టూ తిరగలేక, అధికారుల ను ప్రసన్నం చేసుకునే అవకాశం తెలియక ఎదురుచూస్తున్నారు.

# కల్వల ప్రాజెక్టుకు గండి.. రైతుల కన్నీళ్లు తుడిసేది ఎవరు..?



మొదటి పేజి తరువాయి..

దీనితో వేసంగి వరి పంటను కల్వల, కాచాపూర్, వీణవంక మండలంలోని మల్లన్నపల్లి, బ్రాహ్మణపల్లి, వీణవంక, నర్సింగాపూర్, కనపర్తి, రామకృష్ణపూర్, రెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి, జమ్మికుంట మండలంలోని గోవిందాపూర్, విలాసాగర్, తనుగుల గ్రామాలో రైతాంగం పెద్ద మొత్తంలో నాట్లు వేసారు. ప్రస్తుతం గండిపడడంతో, బ్రాహ్మణపల్లి గ్రామంలో అనేక ప్రాంతాలలో విద్యుత్ మోటార్లు నీటమునిగిపోయాయి. దీనితో గత నాలుగు రోజులుగా ప్రాజెక్టులో ఉన్న నీరు వీణవంక వాగు నుండి చెక్‌డ్యాంలు నిండుతూ, విలాసాగర్ నుండి కలుపల్లి వద్ద బిజిగిరిషరీఫ్ మానేరు వాగులో పడి పెద్ద మొత్తంలో నీరు వృదాగా పోతుంది. గతంలోనే హుజురాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ మంత్రికి శాశ్వత మరమ్మత్తుల కోసం వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రాజెక్టు శాశ్వత మరమ్మత్తులకు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు 73కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వినతి పత్రం సమర్పించారు. మరమ్మత్తులు చేస్తామని హామీ ఇచ్చిన 15నెలలు గడిచిన ఇప్పటి వరకు ప్రాజెక్టు మరమ్మత్తుల ప్రస్తావన లేకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వేసవిలోనే ప్రాజెక్టు నిర్మాణాలు చేపడితే జూన్, జూలై మాసానికల్లా పనులు పూర్తయి రైతులకు ప్రాజెక్టు బాసటగా నిలిచి, రైతుల కన్నీళ్లు తుడవడానికి అధికార పార్టీ నాయకులు ముందుకు వస్తారా..? ప్రతిపక్ష పార్టీల నాయకులు ముందుకు వస్తారా..? అధికార యంత్రాంగం బాసటగా నిలిచి, రైతుల కన్నీళ్లు తుడుస్తారా..? అంటూ గ్రామాలలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రైతుల మనోభావాలు..

బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన భీనవేని రాజయ్య అనే రైతు మాట్లాడుతూ కల్వల ప్రాజెక్టును ప్రభుత్వం ముందుకు వచ్చి రైతుల శ్రేయస్సు కోసం, శాశ్వత మరమ్మత్తులు చేసి,



మూడు మండలాల పరిధిలో 3000 ఎకరాల విస్తీర్ణంలో యేట రెండు పంటలు పండే విధంగా శాశ్వత చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ప్రాజెక్టు తాత్కలిక కట్టకు గండి పడి చెర్ల నీరు చెరువెనుక పడ్డాయని, తక్షణమే మరమ్మత్తులు చేయించి, కాల్వ ద్వారా నీరు తీసుకువచ్చి, పొట్టకు వచ్చిన వరి పంటలను కాపాడాలని రాజయ్య విజ్ఞప్తి చేసారు.



వీణవంకకు చెందిన మహిళ రైతు రాయిశెట్టి కనకమ్మ మాట్లాడుతూ ఇంకో 20రోజులు నీటి పారకం జరుగుతే చేతికి వచ్చిన పంట నోటికాడికి వస్తదని, జరజప్పన (తొందరగా) గండి పూడ్చి ప్రాజెక్టు కింద ఉన్న పంట పొలాలను కాపాడాలని కనుకమ్మ సర్కారుకు విజ్ఞప్తి చేస్తుంది.

రామకృష్ణపూర్ గ్రామానికి చెందిన అమ్మ బాలయ్య అనే రైతు మాట్లాడుతూ అందరికి అన్నం పెట్టే రైతుల సమస్యను రాజకీయంగా సూడకుండా గండి తొందరగా పూడ్చి కేసి కెనాల్ బంద్ కాకముందే వారం రోజుల్లో తిరిగి నీళ్ల తీసుకువచ్చి, మరో 20 రోజులు పొట్టకు వచ్చిన వరి పొలాలకు నీరు అందిస్తే, అందరికి అన్నం దొరుకుతుందని, లేనిపక్షంలో వందలాది మంది రైతు కుటుంబాలు పెట్టిన పెట్టుబడులు చేతికి రాక, రోడ్డున పడుతారని బాలయ్య ఆవేదన వ్యక్తం చేసారు.



## మహిళ వ్యవసాయ రైతులకు ఎస్ ఎం ఎ ఎం పథకం కింద వ్యవసాయ పరికరాలపై రాయితీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామాల మహిళ రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే ఉప పథకం కింద ఆసక్తి గల మహిళ రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు జగిత్యాల రూరల్ మండలాలకు బ్యాటరీస్ ప్రేయర్స్ ఆరు పవర్స్ ప్రేయర్స్ ఆరు డ్రోన్ రోటవేటర్ నాలుగు ట్రాక్టర్ పరికరాలు నాలుగు మంజూరయ్యాయని మహిళా రైతులు సంబంధిత వ్యవసాయ అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు అర్హత ప్రమాణాలు అందుబాటులో ఉన్న పనిముట్లను బట్టి లబ్దిదారుల ఎంపిక ఉంటుంది కాబట్టి జిల్లాలోని మహిళా రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు

## నిధులు మంజూరు

కొనరావుపేట, ప్రభాతవార్త.

వేసవిని దృష్టిలో పెట్టుకొని మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి సరఫరాలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా బోరుబావుల మరమ్మత్తులకు, నూతన బోర్‌వెల్స్ ఏర్పాటుకు 12.79లక్షల నిధులు మంజూరు చేస్తూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. కాగా నిధుల విడుదలకు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## పక్కా సమాచారంతోనే కుంబింగ్..

మొదటి పేజి తరువాయి..

కాంకేర్ నారయాణపూర్‌లో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్‌లో 22మంది మాత్రమే ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, ఒక జవాన్ వీరమరణం పొందారని బస్తర్ ఐజి పి సుందర్‌రాజన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిఘావర్గాల పక్క సమాచారం మేరకు సుక్మా దంతెవాడ ప్రాంతంలో ఎల్జిజి -2 దళం, కాంకేర్, నారయాణపూర్‌లోని పిఎల్జి-5 కమిటీలు సంచరిస్తున్నాయన్న సమాచారంతో బిఆర్జి, డిఆర్జి, కోబ్రా, సిఆర్‌పిఎఫ్, స్పెషల్ పోలీస్ పార్టీ బలగాలు దండకరణ్యాన్ని కుంబింగ్ జరుపుతుండగా, తారాస పడ్డ మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులు జరపడంతో, భద్రత దళాలు ఎదురుకాల్పులు జరిపినట్లు ఐజి సుందర్ రాజన్ వెల్లడించారు. మృతి చెందిన 22మంది మావోయిస్టుల ఆచూకీ వివరాలను సేకరిస్తున్నామన్నారు. ఎల్జిజి-2, ఎల్జిజి-5 దళాలలో రాష్ట్ర స్థాయి, డివిజన్ స్థాయి ప్లాటూన్ నాయకులు ఉన్నట్లు ఐజి సుందర్ రాజన్ వెల్లడించారు. మృతి చెందిన నక్సల్స్ వద్ద నుండి పెద్ద ఎత్తున ఆధునాతన ఆటోమెటిక్, సెమి ఆటోమెటిక్ ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పార్టీ సాహిత్యం, పేలుడు పదార్థాలు లభ్యమైనట్లు ఐజి వెల్లడించారు. మృతదేహాలు గుర్తింపు జరిగిన అనంతరం మిగతా వివరాలు వెల్లడిస్తామన్నారు. నారయణపూర్ అటవి ప్రాంతంలో మావోయిస్టులకు చెందిన డంపు లభించినట్లు పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, కొంత మొత్తం నగదు లభించినట్లు తెలుస్తుంది. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను ప్రభుత్వ మార్చురీలలో భద్రపర్చినట్లు వెల్లడించారు. గురువారం జరిగిన రెండు ఎన్‌కౌంటర్ సంఘటనలతో చత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్యం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ప్రస్తుతం అడవిలో వటవృక్షాల నుండి నేల రాలిపోతున్న ఆకుల శబ్దాలు తప్ప మరేమి వినిపించడం లేదని ఆదివాసీ గుడాల ప్రజలు వాపోతున్నారు.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను వ్యవసాయానికి అనుసంధానిస్తాం

మొదటి పేజి తరువాయి..

సాగులో రైతన్నలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు టెక్నాలజీ పరిష్కారం చూపించగలదన్నారు. ఆ దిశగా రైతన్నలకు మేలు జరిగేలా మరిన్ని నూతన ఆవిష్కరణలు రావాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాల్లో మాదిరిగానే మన దగ్గర కూడా మానవ ప్రమేయం లేకుండా "అగ్రి రోబో"లే వ్యవసాయం చేసే రోజులు త్వరలో వస్తాయన్నారు. వీటి తయారీకి ఇప్పటికే పరిశోధనలు మొదలయ్యాయని వివరించారు. సాగు వ్యయం తగ్గేలా, రైతన్నలకు మేలు చేసే కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు.

వ్యవసాయ రంగంలో టెక్నాలజీ వినియోగంపై జర్మనీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు. కార్యక్రమంలో బృంద సభ్యులు డా. సెబాస్టిన్ బోస్, మార్టిన్, స్వెన్, డా. రఘు చాలిగంటి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. జానయ్య, రీసెర్చ్ డైరెక్టర్ డా. బలరాం, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా. రాములు, డిజిటల్ అగ్రికల్చర్ డైరెక్టర్ డా. బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొనరావుపేట మండలంలో ఇండో-జర్మనీ బృందం పర్యటన

### అక్రాట్ ప్రాజెక్ట్ సాంకేతిక పనులపై పరిశీలన

కొనరావుపేట, ప్రభాతవార్త.

జర్మనీ ఫెడరల్ ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ, ఫ్రౌన్హోఫర్ హెయిన్ రిచ్ హర్జ్ ఇన్‌స్టిట్యూట్ (హెచ్‌హెచ్‌ఐ) బృందం, రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం, అగ్‌హబ్ బృందం కొనరావుపేట మండలంలోని మంగళ్లపల్లి, మామిడిపల్లి, రామయ్యపేట, శ్రీరాములపల్లి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ల (ఎఫ్‌పిఓ)కి చెందిన రైతుల పొలాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్రాట్ ప్రాజెక్ట్ కింద రైతులు ఆమోదిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన పొందడం, ఆ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా రైతులు పొందుతున్న లాభాలను ఈ సందర్భంగా సమీక్షించారు.

ఫెడరల్ మంత్రిత్వ శాఖ ఆసియా విభాగం ప్రధానిగా పని చేస్తున్న మిస్ రిబెక్కా రిడ్డర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా అమలులోకి రాగలుగుతున్నందుకు రైతులు, స్టార్టప్స్, శాస్త్రవేత్తలు, బ్యాంకుల మధ్య ఉన్న సమన్వయం కీలకంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఫ్రౌన్హోఫర్ హెచ్‌హెచ్‌ఐ నుంచి డాక్టర్ సెబాస్టియన్, డాక్టర్ రఘుచలిగంటి ప్రాజెక్ట్ పురోగతిపై తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. నాబార్డ్ డిజిఎం హైదరాబాద్ శ్రీకాంత్ కూడా ప్రాజెక్ట్ గురించి ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ బృందంలో పిజెటిఎయు పరిశోధన డైరెక్టర్ డాక్టర్ బలరామ్, అగ్‌హబ్ సిఈఓ విజయ్ నడిమింటి, అక్రాట్ ప్రాజెక్ట్ మెనేజర్ ముకేష్ రామగోని, ఎస్ఇడబ్ల్యూఎస్ నుంచి కృష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో నాబార్డ్ కరీంనగర్ డిడిఎం జయప్రకాష్, దిలీప్, పిజెటిఎయు శాస్త్రవేత్తలు, ఎఫ్‌పిఓ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# గోదావరిఖని వన్ టౌన్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి

**ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని వన్ టౌన్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎవరైనా బాధితుల పక్షాన సమస్య ఉందని సీఐ దృష్టికి తీసుకెళ్తే... సమస్యను పరిష్కరించకుండా అసభ్యకరమైన పదజాలంతో తిడుతూ, బాధితుల సమస్యను పరిష్కరించకుండా ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. మొన్నటికి మొన్న బిఆర్ఎస్ మహిళా కార్పొరేటర్ల పై, నాయకుల పై, యువ న్యాయవాది పై , దురుసుగా ప్రవర్తించిన ఘటన మరువకముందే మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృత్తం చేస్తున్నాడని అన్నారు. బాధితుల సమస్యలను పరిష్కరించకుండా బెదిరింపులే తన లక్ష్యంగా పెట్టుకొని , బాధితుల పక్షాన వెళ్ళిన ప్రతి ఒక్కరితో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆయన వాపోయారు. బాధితులతో సరిగ్గా మాట్లాడని ఆయన మానసిక పరిస్థితి బాగా లేదని, సైకాలజిస్ట్ కి చూపించాలని, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఎచ్ఓగా ఆయన అనర్హుడాని అన్నారు. బాధితుల పక్షాన వెళ్లిన ప్రతి ఒక్కరితో అసభ్యకరమైన పదజాలంతో, దురుసుగా ప్రవర్తిస్తున్న సిఐ పై రామగుండం సిపి, గోదావరిఖని ఏసీపిలు తక్షణమే చర్యలు తీసుకోని, సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి శనిగారపు చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, ధనాల ఉదయ్, సాంగే రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై బిఆర్ ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ రాజేశం పేర్కొన్నారు. మండల కేంద్రములో శుక్రవారం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మీద అసత్య ప్రచారం చేస్తూ పబ్బం గడపడానికి మాత్రమే పనిచేస్తారన్నారు. నిన్న మొన్న జరిగిన చిన్న చిన్న సమస్యలను పెద్దగా చేసి చూపించుకుంటూ రాక్షస ఆనందం పొందుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాల న్నారు. అవినీతి చేయకుండా ప్రజాసేవ చేయడమే ఆయన జీవిత లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తే లేనిపోని ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అబండాలు వేసుకుంటూ తన అవినీతి ఎక్కడ బయట పడుతుందో అని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై నిందలు వేయడం మానుకోవాలని, రాబోయే రోజులలో టిఆర్ఎస్



పార్టీ కి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అవినీతి కి పాల్పడిన వ్యక్తులు ఎవరైనా ఉపేక్షించేది లేదని ,చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేశం ,ఎలగందుల ప్రసాద్,జమాల్,తిరుపతి గౌడ్, నేరేళ్ళ విజయ్ గౌడ్, అనిల్, బాబు, ఆంజనేయులు పాల్గొ

## రైతుల రిలే నిరాహార దీక్ష విరమణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో రైతులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష శుక్రవారం విరమించారు. రంగనాయక సాగర్ 11/6 కాలువ నిర్మాణం చేపట్టాలని గత 19 రోజులు గా రిలే నిరాహార దీక్ష రైతులకు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లిసత్యనారాయణ ఆదేశాల మేరకు మండల తహశీల్దార్ మహమ్మద్ ఫారుఖ్ దీక్ష శిబిరానికి వెళ్లి విరమింప జేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని రెండు మూడు నెలల్లో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కొన్ని నెలల్లో పనులు ప్రారంభించకుంటే తిరిగి తాసిల్దార్ కార్యాలయం ముందు దీక్ష చేస్తామని రైతులు అన్నారు. అదేవిధంగా పెద్ద లింగాపూర్ మెట్ట ప్రాంతంలో ఎండిపోయిన వరి చేలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ సీతారాం మరియు ఆర్ఐ షఫీ , రైతులు అమ్ములు అశోక్, గన్నెర్ర నర్సయ్య, పయ్యావుల బాలయ్య, గాదే మధు, కరికే నవీన్, మహిళా రైతులు లక్ష్మీ ్మ, అనిత పాల్గొన్నారు.

## వయో వృద్ధులపై చిన్న చూపు తగదు

**జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ ్మరాజం**

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

వయో వృద్ధులైన తల్లిదండ్రులపై చిన్న చూపు ఉండ కూడదని జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీ ్మ రాజం పేర్కొన్నారు.మండలములోని గాలిపల్లి గ్రామములో ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని శుక్రవారం సందర్శి కేంద్రంలో లబ్ధిదారులకు అందిస్తున్న వివిధ సేవలను గురించి పరిశీలించారు. ప్రీ స్కూల్ విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆటపాటలతో పిల్లలకి మంచి విద్యాబోధన అందిస్తున్న అంగన్వాడి టీచర్ ను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే గ్రామంలోని కూడలిలో జరిగిన వయోవృద్ధుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్క వయో వృద్ధుడు వారికి ఉన్న హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.వారి సంతానం కానీ వారసులు కానీ నిరక్ష్యం చేసినట్లయితే వారిపైన చట్ట రీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. జిల్లా అధికారి గారి ఆధ్వర్యంలోని ట్రిబ్యునల్ కు గాని గౌరవ కలెక్టర్ ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. గౌరవంగా బతికే హక్కు, అవకాశం, మంచి ఆహారము , వసతి, దుస్తులు పొందే హక్కు ఉంటాయని వివరించారు. వైద్య పరమైన సహాయము, విశ్రాంతి పొందే హక్కు, ఆస్తులను కలిగి ఉండే హక్కు మొదలైన వాటి గురించి వయో వృద్ధులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత కోఆర్డినేటర్ రోజా, జెండర్ స్పెషలిస్ట్ దేవిక,సూపర్ వైజర్ సూర్య కళ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఖమ్మంపల్లి మానేరు నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుకను ట్రాక్టర్ ద్వారా అక్రమంగా తరలి స్తుండగా ముత్తారం పోలీసులు ఖమ్మం పల్లి శివారులో శుక్రవారం తెల్లవారు జామున పట్టుకున్నట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**ఆగని అక్రమ ఇసుక దందా...**

**- అధికారుల ఆదేశాలు బేఖాతరు**

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి మానేరు నుంచి అక్రమ ఇసుక దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. గత రెండు రోజుల క్రితం అధికారులు ట్రాక్టర్ యాజమానులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ దందా నిర్వహించవద్దని సూచించారు. అయినప్పటికీ ట్రాక్టర్ యాజమానులు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇసుక అక్రమ రవాణాపై మరింత నిఘా పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఈతకు వెళ్లి గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి ఎస్ఆర్ఎస్పీ కెనాల్ లో కొట్టుకొని వచ్చిన గుర్తు తెలియని శవం ఆచూకీ లభించింది. మృతుడు మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన వాసాల అరవింద్ (21)గా పోలీసులు గుర్తించారు. అరవింద్ కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతుండగా ఈ నెల 19న స్నేహితులతో కలిసి ఎల్ఎండి లోని ఎస్ఆర్ఎస్పీ కెనాల్ వద్దకు ఈత కోసం వెళ్లి గల్లంతైనట్లు ఎల్ఎండి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. తుమ్మనపల్లి వద్ద లభించిన అరవింద్ మృతదేహాన్ని బయటికి తీసి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి పోలీసులు తరలించారు.

## పిడిఎస్ రైస్‌ను తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**ముస్తాబాద్ మార్చ్ 21 (ప్రభాతవార్త):**

ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన అనరసి మల్లయ్య పిడిఎస్ రైస్‌ను పలువురి వద్ద నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేశాడు. వాటిని ఎక్కువ ధరకు విక్రయించేందుకు తన మోటార్ సైకిల్ పై వెళుతున్న క్రమంలో పోలీసులు పట్టుకొని . బియ్యం ను మోటార్ సైకిల్ వ్యక్తి ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్. గణేష్ తెలిపారు .

## దొంగతనం కేసులో నిందితునికి 5 నెలల 10 రోజులు జైలు శిక్ష

### 50 రూపాయాల జరిమాన

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

వివరాల్లోకి వెళ్ళితే కోనవల్లి గ్రామం, నిజామాబాద్ జిల్లాకు చెందిన గంగారం అనే వ్యక్తి ఆరోగ్యం బాగాలేక జగిత్యాల లోని హాస్పిటల్ కు చికిత్స గురించి వచ్చి తిరిగి అతని సొంత గ్రామానికి వెళ్లే క్రమంలో అర్ధరాత్రి సమయం కాగా బస్సు లు లేకపోవడంతో బస్టాండ్ లో నిద్రించగా అక్కడ అతని బ్యాగు మరియు అందులో ఉన్న 18,300/ రూపాయలు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించడం జరిగింది. ఇట్టి విషయం గురించి జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలిసులు దొంగతనం చేసిన నిందితుడు కొమరం సత్తయ్య, భద్రకాళి గ్రామం మహారాష్ట్రకు చెందిన వ్యక్తిగా గుర్తించి అతడి అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచడం జరిగింది.

శుక్రవారం కోర్టు లో నిందితుడు దొంగతనం చేసినట్లు ఒప్పుకొనగా నిందితునికి 5 నెలల 10 రోజుల జైలు శిక్ష, 50 రూపాయల జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషనల్ జే ఆఫ్ సి ఎం జడ్జి శ్రీ జితేందర్ గారు తీర్పునిచ్చారు


CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I katkam Ganga Sayab s/o Katkam Mallaiah R/o 1-125, Mogalpet, Mallapur,Jagtial, Telangana- 505331. I have changed my name from Katkam Gangareddy to Katkam Ganga Sayab

(Ro.No. 47614)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# కాంగ్రెస్ పార్టీ నిర్ణయం చారిత్రాత్మకం

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షనీయం**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**
**కోరుట్ల, ప్రభాతవార్త:**





బీసీ బిల్లు 42 శాతం ఆమోదం పొందడం, ఎస్సీ వర్గీకరణకు అంగీకారం తెలపడం, యువ వికాసం పథకం ద్వారా యువతకు చేయూత నందించడం వంటి ప్రతిష్టాత్మక నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో భాగంగాకోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి నంది చౌక్, కార్గిల్, కొత్త బస్టాండ్, మీదుగా డైమండ్ హోటల్ వరకు అక్కడ నుండి మళ్లీ తిరిగి కొత్త బస్టాండ్ ముందు గల అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ అధినేత పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ రాష్ట్రాలు చేయలేని సాహసోపేత నిర్ణయాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీల అమలు చేయడమే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల ముందుకు వెళుతుందన్నారు, కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా అసెంబ్లీలో బీసీ బిల్లు 42 శాతం ఆమోదం పొందడం శుభపరిణామమని దీని ద్వారా బీసీలకు ఉపాధి ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు. ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడం గొప్ప విషయమన్నారు. ఎన్నో ఏళ్లుగా బీసీలు ఎదురు చూస్తున్న రిజర్వేషన్లు బిసి డిక్లరేషన్ ద్వారా బీసీలకల నెరవేరబోతుందన్నారు. బీసీ రిజర్వేషన్లు పెరగడం వల్ల రాబోయే రోజుల్లో అధిక శాతం బీసీలకు అవకాశాలు ఉంటాయని, ఇట్టి సదవకాశాన్ని బీసీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేసే ప్రభుత్వం కాబట్టి గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు అలాగే యువ వికాసం పథకం ద్వారా యువతకు చేయూతనం దించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష రూపాయల నుండి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని ఇట్టి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ముఖ్యంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని కావున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు సుమారు నెలకు 5 వేల రూపాయల వరకు ఆర్థిక ఇబ్బందులు తొలగించడం జరిగిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు చాలావరకు పుణ్యక్షేత్రాల దర్శనాలు చేసుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తెలియజేస్తూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలనీ కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న మీడియేటర్ వ్యవస్థ లేకుండా స్వయంగా తనకు సమాచారం అందిస్తే ఆ సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్తా, మచ్చ కవిత, రిజ్వాన్,పోతుగంటి శంకర్ గౌడ్, నాయకులు అన్నం అనిల్, ఆడెపు మధు,పుప్పాల ప్రభాకర్,బలిజ రాజారెడ్డి, భూమారెడ్డి ,చిట్యాల లక్ష్మీనారాయణ, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, రాంచంద్ రావు, సోగ్రాభి, ఎడ్ల రమేష్,కట్కమ్ దివాకర్,మ్యాదరి లక్ష్మణ్, యటం అరుణ్, సదుల వెంకటస్వామి, బద్ది మురళి, చిలువేరి విజయ్, అయిండ్ల గణేష్, ఏనుగు రాకేష్, ముల్కప్రసాద్, వసీద్,అయూబ్, ముజబిత్,జగన్నాథ్ లక్ష్మణ్, వాసం అజయ్, సరికేలా నరేష్, చేపూరి కృష్ణారెడ్డి, పడాల లచ్చయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నర్సయ్య, దండిక కిషోర్,వోలేపు రాజేష్, గాదెల విజయ్,గాదెల అశోక్ ,శ్రీకాంత్ జికూరి కిషోర్, పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

---

# ఎమ్మెల్యే మాట ఇచ్చాడు.. నేడు నిధులు మంజూరు

**మాటిచ్చిన 12 గంటల్లో రూ.58 లక్షలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**మేడిపల్లి/ భీమారం, ప్రభాతవార్త;**



నిన్నటి రోజున జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదం పొందడంతో కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొనగా మండల నాయకులు నిధులు కావాలని అడగగానే తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వల్లంపల్లి గ్రామానికి 18 లక్షలు , మన్నెగూడెం గ్రామానికి 20లక్షలు, మేడిపల్లికి 15 లక్షలు, పోరుమల్లా గ్రామానికి 5 లక్షలు, కాలనీలలో నూతన సీసీ రోడ్లు నిర్మాణానికి 58 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. అడిగా వెంటనే సీసీ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ బలగం రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుందరపు జలంధర్, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, మాజీ సర్పంచ్ తేలు నరేశ్, నర్సింగరావు, వెల్మ నవీన్ రెడ్డి సాయిని గంగారెడ్డి, జిల్లా రమేష్ యూత్ అధ్యక్షుడు ఉమ్మడి రవి, యూత్ నాయకులు మార్గం నవీన్ రాజు రాజేందర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# గ్రావెల్ రోడ్డు రోల్లర్ పనులను పరిశీలించిన డిఆర్డిఓ

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలంలోని పెద్దాపూర్,జూలపల్లి నర్సరీ, ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులను డిఆర్డిఓ కాలిందిని పరిశీలించారు.అలాగే పెద్దాపూర్ గ్రామంలో గ్రావెల్ బేస్ రోడ్డు పని ప్రదేశంలో కూలీలతో హెల్త్ ఇన్సూరెన్సు గురించి అవగాహన కల్పిస్తూ, గ్రావెల్ రోడ్డు రోల్లర్ పనులను పరిశీలించి ఇప్పటివరకు జరిగినటువంటి గ్రావెల్ రోడ్లను అన్నింటిని కేజీ వీల్స్ రోడ్ల పై రాకుండా రోడ్లను కాపాడుకోవాల్సింది దిగా రైతులకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, ఏపీవో సదానందం,టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకర్,పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్,ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



---

# కోరుట్ల వార్త



## బయోమైనింగ్ ప్రక్రియ పరిశీలన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**



కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ లో గల డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయో మైనింగ్ ను కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వి. రామకృష్ణ పరిశీలించారు. బయో మైనింగ్ జరుగు తున్న విధానాన్ని తెలుసుకొని వారికి సలహాలు, సూచనలు ఇచ్చి, బయోమైనింగ్ ద్వారా డంపింగ్ యార్డ్ లోని చెత్తను ప్రాసెసింగ్ చేయడం గమనించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సురేష్ , అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్ కుమార్ , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ మరియు బయో మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటేనే భవిష్యత్తు

**కోరుట్ల టౌన్, ప్రభాత వార్త:**



పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో బికాం చదువుతున్న విద్యార్థులకు మార్చి 10 నుండి 21 వ తేదీ వరకు 11 రోజులపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఫైనాన్షియల్ అకౌంటింగ్ స్కిల్స్ గురించి ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ జెన్పాక్ట్ వారి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా కళాశాల యాద రామకృష్ణ కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రకాల నైపుణ్యాలు పెంచుకొని అధునాతన టెక్నాలజీ సహాయంతో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించ వచ్చున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జన్పాక్ట్ కంపెనీ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్లు తేజ్ బహదూర్ ,అన్షుమాన్, కళాశాల డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బెజ్జరపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మేడిపెల్లి మండల ఆటో యూనియన్ సమావేశం

**మేడిపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని ఆటో యూనియన్ సంఘ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ సభ్యులంతా యూనిఫామ్ వేసుకొని ఆటో నడపాలన్నారు. సంఘ సభ్యులకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. సభ్యులకు ఏదైనా ప్రమాదం జరుగుతే తన కుటుంబానికి యూనియన్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చి తీర్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టాటా ఏసీ యాజమానులు, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం

కోరుట్ల, ప్రభాతవార్త:



గురువారం సాయంత్రం ప్రకటించిన శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. ఈ ఫలితాల్లో భీమనాతి శివాని ఎంపీసీఎస్ లో 9.46 జిపిఏ, చింతకుంట హాసిని బి జెడ్ సి లో 9.45 జిపిఏ, చేపూరి శ్రీవల్లి ఎం ఎస్ టి డి ఎస్ లో 9.3 జిపిఏ, బత్తుల ప్రవళిక బి జెడ్ సి లో 9.1 జిపిఏ, సిరికొండ వైష్ణవి బీకాం కంప్యూటర్లో 9.16 జిపిఏ, కేతిరెడ్డి వైష్ణవి ఎం ఎస్ టి సి ఎస్ లో 9.12 జిపిఏ, ఆసిమా నిషాత్ బీ జెడ్ సి లో 9.11 జిపిఏ సాధించి యూనివర్సిటీలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

## బేకరీలు, స్వీట్ షాపుల్లో విస్తృత తనిఖీలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగర డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలోపారిశుద్ధ్య విభాగం అధికారులు శుక్రవారం నగరంలోని బేకరీలు, స్వీట్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. నాణ్యతా లోపంతో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్న ఒక బేకరీ, మరొక స్వీట్ షాపు నుండి రూ.20వేల జరిమానా వసూలు చేశారు. అలాగే మరో బేకరీ నుంచి నిషేధిత ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించినా, నిషేధిత ప్లాస్టిక్ సంచులు వినియోగించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

ప్రభాతవార్త ఎలిగేడు:

శుక్రవారం ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు చీఫ్ సూపర్డెంట్ రమేష్ తెలిపారు 69 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఏ విద్యార్థి గైర్హాజరు కాలేదన్నారు విద్యార్థులకు మంచినీరు నిరంతర విద్యుత్తు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాత వార్త:

ఈనెల 22 నుంచి ఏప్రిల్ 5 వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సమస్యల పరిష్కారం పై అదనపు కలెక్టర్ డి.వేణు, ఆర్డీవోలు, సంబంధిత తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలాలలో ఉన్న ప్రభుత్వ భూముల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎల్ఆర్ యూపి కార్యక్రమంలో జరిగిన పొరపాట్ల సవరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం కింద జిల్లా మండల స్థాయిలలో మనకు వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలపై ఉన్న కోర్ట్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ భూ సమస్యలపై మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు ప్రత్యేక నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని, కోర్టు కేసులు, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, ప్రభుత్వ భూముల సంరక్షణ, ఎల్ఆర్ యూపి సవరణ వంటి పనులకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్ , బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరిండెంట్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో ఎన్ఎస్వి ప్రభంజనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో స్థానిక ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు బీఎస్సీ మ్యాథమెటిక్స్ స్టాటస్టిక్స్ డాటా సైన్స్ విభాగంలో ముద్దం అఖిల 9.58 జిపిఏతో శాతవాహన యూనివర్సిటీ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది అలాగే లైఫ్ సైన్స్ విభాగంలో పురెల్ల సాత్విక 9.33తో యూనివర్సిటీ రెండవ స్థానం దాసరి రమణి 9.24 జిపిఏతో యూనివర్సిటీ మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు బి బి ఏ విభాగం నుండి ఒడ్నాల వర్షా 9.07 జిపిఏతో యూనివర్సిటీ ఐదవ స్థానం బీకాం విభాగం నుండి సుంకే వైష్ణవి 9.06తో యూనివర్సిటీ రెండవ స్థానం కవచం చేసుకున్నారు అదే విధంగా 9 జిపిఏ పైన 14 మంది విద్యార్థులు 8.5 జిపిఏ పైన 40 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మరియు అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ సర్టిఫికెట్ తో పాటుగా పుష్పగుచ్ఛం ఇచ్చి ప్రత్యేకంగా అభినందించారు యూనివర్సిటీ స్థాయి ర్యాంకులు ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల సాధించడం జగిత్యాల జిల్లాకే గర్వకారణం అని ఇంతటి ఉత్తమ ప్రతిభ కనబరచడానికి ప్రోత్సహించిన అధ్యాపకులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు ఉత్తమ ర్యాంకులే కాకుండా కళాశాల ఓవరాల్ ఉత్తీర్ణత శాతం కూడా 65!! పైగా ఉంది కాబట్టి డిగ్రీ విద్యకు అత్యుత్తమ కళాశాల ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల అని కొనియాడారు ఈ సందర్భంగా కళాశాల అకాడమీ డైరెక్టర్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ డిగ్రీ తో పాటుగా ఇప్పటి నుండే పీజీ ఎంట్రెన్స్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాబోయే రోజుల్లో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి కస్తూరి మల్లికార్జున్ మరియు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వంజరి టుడే డైరీ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం కృష్ణానగర్ లోని రావుజి మంజరి సంక్షేమ సంఘం లో వంజరి టుడే డైరీ ని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరె శంకర్ ఆధ్వర్యంలో వంజరి టుడే డైరీ ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వంజరి సంఘం మాజీ జాయింట్ సెక్రెటరీ అమందు లింగం , మాజీ రాష్ట్ర డైరెక్టర్స్ ముల్లె లింబాద్రి , సాల్వేర్ రాజేశం, తుదిగేని రాములు , జానపద గాయకులు భానుక మహేష్ , పృథ్వి పత్రిక విలేకరి ఆముద లింగారెడ్డి , వంజరి సంఘం సభ్యులు కొండేరు గంగాధర్ టీచర్ , కొండేరి రాజేందర్ లెక్చరర్ , కొండ గంగారం , వంజరి సంఘం మాజీ సెక్రటరీ పాపంకా శ్రీనివాస్ , పాపంక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు .

## త్రాగునీటి అత్యవసర నిధులతో బోర్ మంజూరు

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలానికి వేసవిలో త్రాగునీటి ఏద్దడిని అరికట్టి మండల కేంద్రంలో ప్రజలకు ఉన్న త్రాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని అధికారులకు వివరించి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్, గ్రామ మాజీ సర్పంచ్ పాటి దినకర్ లు జిల్లా కలెక్టర్ కు విన్నవించగా అత్యవసరంగ అత్యవసరంగా కలెక్టర్ నిధుల నుండి బోర్ మంజూరు చేయించి ఇట్టి బోర్ ను మండల కేంద్రంలో ని ఉపాధి హామీ కార్యాలయం ముందు శుక్రవారం రోజు వేయడం జరిగింది గడ్డం దేవయ్య, నీలం రాజేష్ బాబు ఉన్నారు

# మెట్‌పల్లి వార్త

## గొర్రెల కాపరి కుటుంబాన్ని ఆదుకుంటాం

### జిల్లా యూత్ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందిన యాదవ కుటుంబానికి నష్టపరిహారం అందించేలా తమ వంతుగా కృషి చేసి, ఆదుకుంటామని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షుడు రెబ్బటి రాజశేఖర్ యాదవ్ అన్నారు. మండలం లోని వెంపేట్ గ్రామానికి చెందిన రాచర్ల అంజయ్య యాదవ్ ని రాజశేఖర్ యాదవ్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంజయ్య కు చెందిన 26 గొర్లు ఇటీవల కుక్కల దాడిలో మరణించడం, మరో 8 గొర్రెలు తీవ్ర గాయలై చావుబ్రతుకుల్లో ఉండడం దురదృష్టకరమని అన్నారు. బాధితునికి సుమారు రెండు నుండి మూడులక్షల రూపాయల నష్టం వాటిల్లిందని, మరణించిన గొర్రెలకు సంబంధిత మండల, జిల్లా అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందేలా మావంతు కృషి చేస్తామని అన్నారు. యాదవులకు ఏ ఆపద వచ్చినా వంద సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో మెట్.పల్లి వ్యవసాయమార్కెట్ కమిటి డైరెక్టర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, జిల్లా యూత్ కార్యదర్శి మహేష్ యాదవ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రెబ్బాస్ మధు యాదవ్, ముక్కెర శ్రీనివాస్ యాదవ్, వేణు యాదవ్ లు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యోదయ హైస్కూల్‌లో ముందస్తు రంజాన్ వేడుకలు

మెట్ పల్లి టౌన్ ప్రభాతవార్త:



శ్రీ సూర్యదయ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం యందు శుక్రవారం ముందస్తు రంజాన్ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు మరియు టీచర్లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు అనంతరం స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ మాత సామరస్యానికి ప్రతీక అని అన్నారు అనంతరం పరస్పరం శుభాకాంక్షలు. తెలుపుకున్నారు ఈ కార్యక్రమం లోపాఠశాల యాజమాన్యం కరస్పాం డెంట్ దొంతుల రాజకుమార్, డైరెక్టర్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ప్రిన్సిపల్ విజయ కుమారి ఉపాధ్యాయ ఉపాధ్యాయుని బృందం.

## మండలంలో ఆకస్మికంగా వడగండ్ల వాన

ప్రభాతవార్త ఎలిగేడు:



వాతావరణ శాఖ ఆదేశించినట్లు శుక్రవారం మండలంలో సాయంత్రం వడగండ్ల వాన కురిసింది మండలంలో దూళికట్ట రాములపల్లి గ్రామాల్లో రాళ్ల వర్షం కురిసినట్లు ప్రజలు తెలిపారు వరి పొలాలు పొట్టకు వచ్చే దశలో రాళ్ల వర్షం కురిస్తే వరి పొట్ట పగిలి రైతులకు నష్టమని రైతులు వాపోయారు ఎండలు ముదిరి ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు కొంచెం ఊరట కలిగించింది

# నిర్ణీత సమయంలో ప్రభుత్వ ఆర్డర్ వస్త్ర ఉత్పత్తి పూర్తి చేయాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

జిల్లా చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం కేటాయించిన ఆర్డర్లను నిర్ణిత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆర్డర్ల పురోగతి పై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సమగ్ర శిక్ష శాఖ, సంక్షేమ శాఖలకు సంబంధించి ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు అందించిన ఆర్డర్ల వస్త్ర ఉత్పత్తిని నిర్ణిత సమయంలో పూర్తిచేసి సప్లై చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు ఒక్కొక్కరికి రెండు చీరలు చొప్పున పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి సంబంధిత ఆర్డర్ ను సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద చీరల పంపిణీ కోసం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలకు వచ్చిన ఆర్డర్ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణిత సమయంలో గడువులోగా ఉత్పత్తి చేసి సప్లై చేయాలని అన్నారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ అధికారి రాఘవరావు, టెస్కో ప్రతినిధి శంకరయ్య, వస్త్ర పరిశ్రమ వ్యాపారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వార్త



## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి . జిల్లాలో 35 పరీక్షా కేంద్రాలలో 6766 మంది విద్యార్థులకు గాను 99.8 శాతం హాజరుశాతంతో 6752మంది విద్యార్థులు హాజరైనారు. 14 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు . మొదటిరోజు పరీక్ష సజావుగా సాగిందని జిల్లా విద్యాధికారి జనార్ధన్ ప్రకటనలో తెలిపారు. వేములవాడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల శ్రీ చైతన్య పాఠశాల, ,కిడ్స్ కాన్వెంట్ వేములవాడ, ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు

## వీర్నపల్లి మండల కేంద్రంలో పోషన్ మేళా

వీర్నపల్లి ప్రభాత వార్త

మండల కేంద్రంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు గ్రామపంచాయతీ ఆవరణలో పోషన్ మేళా కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో సూక్ష్మ పోషకాలలో భాగం ఐన అయోడిన్ లోపం ద్వారా యుక్త వయస్సు మహిళల్లో థైరాయిడ్, వంటి రుగ్మతలు వస్తాయని, పిల్లల్లో మందబుద్ధి, శారీరక ఎదుగుదల లోపిస్తుందని, అందువలన అయోడిన్ ఉన్న ఆహార పదార్థాలు, పాలు, పాలపదర్థాలు, అయోడైజ్డ్ ఉప్పు, చేపలు, రొయ్యలు, కూరగాయలు, నాణ్యమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని వివరించారు. అనంతరం అయోడిన్, పోషకాహారం పైన ఆటల పోటీలు, క్విజ్ నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు,



మహిళలకు, బహుమతులు అందజేశారు . ఇట్టి కార్యక్రమంలో సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ రాజశేఖర్, మండల కోఆర్డినేటర్లు రమ్య, బాబు, తిరుపతి, లక్ష్మణ్, సంగీత, గ్రామ ప్రజలు, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆశ కార్యకార్థలు, మహిళ సంఘాలు, మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో మహిళల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రంలోని మహిళలు శుక్రవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక తొమ్మిదో వార్డులో నీరు రాక అవస్థలు పడుతున్న పంచాయతీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాలనీలో బోరు మోటారు చెడిపోయి రోజులు గడుస్తున్నా బాగు చేసిన పాపాన పోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మిషన్ భగీరథ నీరు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొని ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణము నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తాగునీటికి పలు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఫీడర్ ఛానల్ పూడిక తీత పనులు పరిశీలన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫీడర్ ఛానల్ పూడిక తీత పనులను జిల్లా డిఆర్డిఓ శేషాద్రి శుక్రవారం పరిశీలించారు. ఎండలు బాగా మండుతున్నందున ఉపాధి హామీ పనికివచ్చే కూలీలు ఉదయం 6 గంటల వరకు పనులకు చేరుకొని, వెంబడి సద్దులు తీసుకొచ్చుకోవాలని సూచించారు. 11 గంటల లోపు రోజు వారి వేతనం రూ. 300 పడునట్లు కొలతలు పూర్తి చేసుకుని వెళ్ళాలని కోరారు. డిఆర్డిఓ వెంట ఏపీవో అరుణ, ఈసీ శ్రీహరి, టెక్నికల్ అసిస్టెంట్ భార్గవ చారి సిబ్బంది లక్ష్మి అనిల్ పాల్గొన్నారు.



## వీర్నపల్లిలో వన్ నేషన్వన్ ఎలక్షన్ కార్యక్రమం

వీర్నపల్లి ప్రభాత వార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు భాజపా కార్యకర్తలకు ఒకే దేశం ఒకే ఎలక్షన్ కార్యక్రమంపై దిశా నిర్దేశం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ ను మండల అధ్యక్షులు లక్పతి నాయక్ మండల నాయకులతో కలసి శాలువాతో సన్మానం చేశారు జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ అభివృద్ధికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని కాబట్టి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు ఇట్టి విషయాన్నీ ప్రజలకు వివరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రోగ్రాం వీర్నపల్లి మండల్ ఇన్చార్జి భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, జిల్లా ఉపాధ్యక్షురాలు పండుగ మాధవి, జిల్లా సెక్రెటరీ దుంపెన స్రవంతి, ముస్తాబాద్ మండల అధ్యక్షురాలు మహేశ్వరి, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ, వేములవాడ టౌన్ అధ్యక్షురాలు వెల్ది రాధిక, సిరిసిల్ల టౌన్ మహిళా కార్యకర్త కర్నే హరీష, భాజపా మండల ఉపాధ్యక్షులు మాడుగుల లింబద్రి, భట్టు పిర్యా, బండారి మహేష్, మాలోత్ ప్రకాష్ నాయక్, బానోత్ తిరుపతి నాయక్, బానోత్ శ్రీనివాస్ నాయక్, అజ్మీర తిరుపతి నాయక్, బోడ వెంకటేష్, కేలత్ రమేష్ నాయక్, బానోత్ పెద్దరాజు, సుమన్, మాడుగుల లక్ష్మి రాజం, మామిండ్ల మోహన్ జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ మోర్చా అధ్యక్షులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

## మొదటి రోజు పది పరీక్ష ప్రశాంతం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలంలో మొదటి రోజు పదవ తరగతి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం నుండి మొదలైన పదవ తరగతి పరీక్షలకు ముందుగానే విద్యార్థులు సెంటర్లకు చేరుకున్నారు. మండల వ్యాప్తంగా మూడు పరీక్ష కేంద్రాల గాను 542 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు మండల విద్యాధికారి గంగారాం తెలిపారు. మొదటి పరీక్షకు ఇద్దరు విద్యార్థులు గైరాజరైనట్లు పేర్కొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన నియోజకవర్గం ఇంచార్జ్

ముస్తాబాద్ప్రభాతవార్త



మండల కేంద్రంలో జై హనుమాన్ ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా చలివేంద్ర ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, ఎస్సై సిహెచ్. గణేష్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షులు ముచ్చర్ల నరేష్, గౌరవ అధ్యక్షులు బాల్ ఎల్లం, ఉపాధ్యక్షులు ఎడ్ల దేవయ్య, శీలం దేవయ్య, ఆటో యూనియన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ముందస్తు అరెస్టు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ ముట్టడికి వెళుతున్నారని సమాచారం మేరకు గంభీరావుపేట మండలం పారిశుద్ధ్య కార్మికులను శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. సిఐటియు పిలుపుమేరకు పారిశుద్ధ్య కార్మికులు తరలి వెళ్లే ప్రయత్నంలో వారిని ముందస్తుగా స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా గంగపుత్ర సంఘ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత కార్యాలయంలో ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికల నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థకు కీలకమని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ నాయకుల ప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఓటరు జాబితాలో డబల్ ఎంట్రీ ల తొలగింపుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కొంతమందికి ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులను జాతీయ ఓటర్ సర్వీస్ పోర్టల్ వివరాలు పరిశీలిస్తూ పరిష్కరిస్తామని అన్నారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటి పరిధిలో ఇప్పటివరకు 2 లక్షల 30 వేల 157 మంది పురుష ఓటర్లు, 2 లక్షల 47 వేల 977 మంది మహిళా ఓటర్లు, 38 మంది ఇతరులు మొత్తం 4 లక్షల 77 వేల 182 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ , ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వ్యయ వివరాలు నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలని , లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతారని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు ఫిర్యాదులు సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు రాధాబాయి రాజేశ్వర్ భాజాపా పార్టి ప్రతినిధి నాగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సంపత్, భారస పార్టీ ప్రతినిధి రాజన్న, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి రమేష్, సి.పి.ఐ(ఎం) పార్టీ ప్రతినిధి రమణ, వివిధ రాజకీయ పార్టీల, ఎలక్షన్ సిబ్బంది రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రోడ్డుపదామాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ పేర్కొన్నారుజిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో "సురక్షి త ప్రయాణం" అనే ప్రత్యేక కార్యక్రమని శుక్రవారం జిల్లా ఎస్పి ప్రారంబించారు. ఇందులో బాగంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలు( బ్లాక్ స్పాట్స్) ను నెషనల్ హైవే అథారిటీ అధికారులు మరియు పోలీసు అధికారులతో కలిసి ఎస్పి సందర్శించారు. ఈ సందర్భం గా ఎస్పి మాట్లాడుతూ ... రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం వల్లే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది కానీ ప్రమాదాలను పూర్తిగా నివారించాలంటే ప్రజల సహకారం అవసరం అని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలి, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అధిక రోడ్డు ప్రమాదాలు జరిగే 43 ( బ్లాక్ స్పాట్స్) ప్రాంతాలను గుర్తించడం జరిగిందని వివిధ శాఖల సమన్వయంతో ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత్ ,విలేజెస్, కి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కలిగించడం జరిగిందని, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలను వివరించడానికి హెల్మెట్ అవగాహన ర్యాలీని నిర్వహించడంతోపాటు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లా లో ఎక్కువగా ప్రధాన రహదారికి కలిసే రోడ్డుల వద్ద అధిక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జాతీయ రహదారులకు ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలకు, గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఎక్కువగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను పరిశీలించి, రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, మార్పుల పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు !! స్పీడ్ బ్రేకర్లు తక్షణమే ఏర్పాటు చేయాలి. అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. అధిక వేగంతో వాహనాలను నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు - ఫైన్ విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకోవాలి. రోడ్డు పక్కన అక్రమంగా పార్క్ చేసిన ట్రక్కులు, లారీలు, ఇతర వాహనాలను తొలగించాలి. రాత్రివేళ ప్రమాదాల నివారణ కోసం స్ట్రీట్ లైటింగ్ సదుపాయాలను మెరుగుపరచాలి. డ్రైవర్లు !! ప్రయాణీకులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరించడం వంటి భద్రతా నిబంధనలు ఖచ్చితంగా అమలు పరచాలి. ఎస్పి వెంట డిఎస్పి రఘు చంధర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, సి.ఐ లు వేణుగోపాల్ ,కృష్ణ రెడ్డి ,రవి ,ఎస్. ఐ లు సదకర్ ,నరేష్ మల్లేషం, ఎన్ హెచ్ ఏ ఈ లక్ష్మణ్, ఎ ఎం వి ఐ ప్రమీల పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న

**-కొన్ని ప్రాంతాలలో వడగళ్ల వాన**

**-ఆందోళనలో రైతులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గాలి దుమారం వడగళ్లతో అకాల వర్షం పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జగిత్యాల జిల్లాలో శుక్రవారం సాయంత్రం ఒకేసారి గాలి దుమారం తో వడగళ్ల వాన కురిసింది. జగిత్యాలలో కాలు దుమారం తో పాటు వర్షం తీవ్రంగా పడడంతో వడగల్లు కూడా సాయి, అధిక వర్షం కారణంగా రోడ్ల వెంట, మురికీ కాలువలను వరద నీరు తీవ్రంగా పారింది. జగిత్యాల జిల్లాలో కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి మున్సిపాలిటీలతోపాటు మండలాలలో గాలి దుమారం వడగళ్లతో భారీ వర్షం పడడంతో రైతులు ఆందోళన చెందారు. కొన్ని ప్రాంతాలలో వారి వర్షాల కారణంగా కొంతవరకు నీలమట్టం కాదా రూరల్ మండలంలోని లక్ష్మీ మ్పూర్ పరిసర గ్రామాలలో మొక్కజొన్న అది కావడగాళ్ల వర్షానికి కారణంగా మొక్కజొన్న నేలపై పడిపోయింది. అనేక ప్రాంతాలలో వారి కోత దశకు రా గా వర్షం తీవ్రంగా కోకొన్ని ప్రాంతాల్లో రైతులు నువ్వు పంట సాగు చేయగా ఏకలవరసానికి నువ్వు పంట కు ఏమి నష్టం జరగలేదు. వర్ధిల్లాలి పంట ఎక్కువ సాగు చేయకపోయినా రైతులు మొక్కజొన్న పంటను ఈ సంవత్సరం జిల్లాలో ఎక్కువ సాగు చేసినారు. దీంతో ఈ అకాల వర్షానికి వడగళ్ల వానకు అనేక ప్రాంతాలలో మొక్కజొన్న విరిగి నిలమట్టం అయింది. రవాణా జిల్లా కేంద్రంలో పాటు రాయపట్నం ధర్మపురి గొల్లపల్లి తదితర ప్రాంతాలలో అడగాలులతో రాళ్ల వర్షం కురిసింది. రైతులు వడగళ్ల తో అధిక వర్షం కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఈ అకాల వర్షం ఏ ప్రాంతాలలో ఎక్కడ పంట నష్టం జరిగింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈనెల 22 నుంచి ఏప్రిల్ 5 వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సమస్యల పరిష్కారం పై అదనపు కలెక్టర్ డి.వేణు, ఆర్డీవోలు, సంబంధిత తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలాలలో ఉన్న ప్రభుత్వ భూముల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎల్ఆర్ యూపి కార్యక్రమంలో జరిగిన పొరపాట్ల సవరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం కింద జిల్లా మండల స్థాయిలలో మనకు వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలపై ఉన్న కోర్ట్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ భూ సమస్యలపై మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు ప్రత్యేక నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని, కోర్టు కేసులు, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, ప్రభుత్వ భూముల సంరక్షణ, ఎల్ఆర్ యూపి సవరణ వంటి పనులకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్ , బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరిండెంట్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన అదనపు కలెక్టర్

రామగిరి ప్రభాతవార్త:



భూ నిర్వాసితులకు తగిన సౌకర్యాలు కల్పించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు అన్నారు. సింగరేణి సంస్థ రామగుండం3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని విస్తరణలో భాగంగా లద్నాపూర్ గ్రామంలో జరిపిన భూసేకరణకు సంబంధించి ఆ గ్రామ భూనిర్వాసితులకు రత్నాపూర్, పన్నూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో సుమారు 2 కోట్ల 66 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రెండు అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల, కమ్యూనిటీ హాల్, రామాలయం, రెండు వినాయక మండపాలకు శుక్రవారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ దాసరి వేణు ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేశారు. అనంతరం పునరావాస కేంద్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూనిర్వాసితుల పునరావాస కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వారికి ఏర్పాటు చేయాల్సిన ఇతర సౌకర్యాలు కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, మంథని ఆర్డిఒ, ఆర్ అండ్ ఆర్ ఆఫీసర్ కె.సురేష్, రామగిరి మండల తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజా రాణి, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, సివిల్ డీజీఎం బి.రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాపతి బి.సుదర్శనం, ఇంచార్జ్ సెక్యూరిటీ అధికారి కోల శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానికి గంట సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రెనే హాస్పిటల్ లో చర్మ కాస్మొటిక్ వైద్య సేవలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ రెనే హాస్పిటల్ లో హైదరాబాద్ కి చెందిన డాక్టర్ రీతూ రావు చర్మ కాస్మొటిక్ వైద్య సేవల విభాగాన్ని సీనియర్ ఇన్ఫర్టిలిటీ వైద్యురాలు, రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని,శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బంగారి రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ నేడు చాలా మంది ఎదుర్కొంటున్న కాస్మొటిక్,చర్మ సమస్యలకు హైదరాబాద్ కి వెళ్ళాల్సి వస్తుందన్నారు. ఎక్కువ ఖర్చుతో కూడుకున్న ఈ వైద్యాన్ని అందరికీ అందుబాటు లోకి తక్కువ ఖర్చులో అందించే విధంగా సామాన్యునికి కూడా అసమాన వైద్యం అన్న రెనే హాస్పిటల్ ఉద్దేశ్యంలో భాగంగా హైదరాబాద్ కి చెందిన డా.రీతూ రావు గారి వైద్య సేవలు రేనే హాస్పిటల్లో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. అనంతరంకాస్మోడర్మటాలజిస్ట్ డా.రీతూ రావు మాట్లాడుతూ నేడు ఎంతో మంది చిన్న వయసులోనే కాస్మొటిక్ సమస్యలు అంటే జుట్టు రాలిపోవడం, బట్టతల రావడం, పలు రకాల చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ లాంటి పట్టణాలకు వచ్చి వైద్యం చేయించుకునే సమయం, స్థోమత లేని కారణంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి చెందిన ఆడబిడ్డగా తను ఇక్కడి ప్రజలకు కాస్మొటిక్ వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రతి నెల నాల్గవ శుక్రవారం రెనే హాస్పిటల్ లో అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఫాగ్సీ అధ్యక్షురాలు, సీనియర్ స్త్రీల వైద్య నిపుణురాలు డా.స్వాతీ అనూప్ రావు, ఇండియన్ మెడికల్ అసోసియేన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్, సీనియర్ జనరల్ సర్జన్ డా.అనూప్ రావు, తెలంగాణా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డా.బి. ఎన్.రావు, రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, గుండె వైద్య నిపుణులు డా.దినకర్, సీనియర్ ఫీజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, డీన్ డా. మునీష్, డా.కృష్ణా రెడ్డి, డా. లతీశ్ రెడ్డి, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు...



## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి...

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

**మానకొండూర్, ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రికార్డులను, ఆరోగ్య కేంద్ర కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వైద్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. బీపీ, షుగర్ వంటి రోగులకు నెలకు సరిపడే మందులు అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు రెండు డెలివరీ చేయాలని తెలిపారు. వైద్య సిబ్బంది ప్రతిరోజు సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సల్మాన్, సి హెచ్ ఓ రాజు నాయక్, సూపర్వైజర్ జుబేర్, ఎల్టి మునిందర్ వైద్య సిబ్బంది



## కరీంనగర్ విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాతవార్త:**

నిరంతర సాధనతో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టర్ ప్రత్యేక చొరవతో అంబేద్కర్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్, ప్రాంతీయ క్రీడా పాఠశాలలోని స్విమ్మింగ్ పూల్ ఆధునికరించారు. క్రీడా పాఠశాలలో యోగా కేంద్రం నిర్మించారు. జిమ్నాస్టిక్స్, యోగ, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చారు. క్రీడాకారులకు వసతులు, సౌకర్యాలు కల్పించారు.ఆధునికరించిన తర్వాత స్విమ్మింగ్ పూల్, క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఇక్కడ సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్ వద్ద ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటాలని సూచించారు. స్పోర్ట్స్ స్కూల్ వద్ద విద్యార్థుల కోసం ఎటువంటి సౌకర్యాలు అవసరం ఉన్నా సమకూర్చాలని ఆదేశించారు. యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను ప్రాంతీయ క్రీడా పాఠశాలలో సమకూర్చామని, విద్యార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకొని క్రీడారంగంలో మరింత రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ప్రాంతీయ పాఠశాల విద్యార్థుల అథ్లెటిక్స్, యోగ, జూడో, జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ప్రకృతిని సంరక్షించాలి :కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:**

స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కళాభారతిలో ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీస్ ప్రదర్శనను శుక్రవారం ఏర్పాటు చేశారు.ప్రతి ఇంటి నుండి వెలువడే ఆహార వ్యర్థాలు, తడి, పొడి చెత్తను ఎరువుగా మార్చే యంత్రాలు, పరికరాలను ఇక్కడ ప్రదర్శించారు. వివిధ రాష్ట్రాల నుండి, హైదరాబాద్ నుండి వచ్చిన వివిధ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చెత్తను ఎరువుగా మార్చే పరికరాల గురించి వివరించారు.జిల్లా కలెక్టర్,కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి



పమేలా సత్పతి ఈ ప్రదర్శనకు హాజరయ్యారు. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. పి.పి.టి ప్రదర్శనను లైవ్ డెమోను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి అపార్ట్మెంట్ల నుండి వెలువడే ఆహార వ్యర్థాల ద్వారా చిన్న పరికరాలతో ఎటువంటి ఖర్చు లేకుండా చెత్తను ఎరువుగా మార్చవచ్చని అన్నారు. వచ్చిన ఎరువును మొక్కల సంరక్షణకు వినియోగించుకోవచ్చని, తద్వారా ప్రకృతిని సంరక్షి ంచిన వారమవుతామని అన్నారు. వివిధ ప్రాంతాల్లో చెత్తను ఎరువుగా మారుస్తున్న పలు స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పేయి పాల్గొన్నారు.

## తొలి రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**చిగురు మామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలంలో శుక్రవారం రోజున ప్రారంభం అయిన పదవ తరగతి పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా జరిగినట్లు విద్యాధికారి వి పావని తెలిపారు. వీరు మాట్లాడుతూ మండలం లోని రెండు పరీక్ష కేంద్రాల్లో 256 మంది విద్యార్థుల కు గాను 255 మంది హాజరు కాగ, మోడల్ స్కూల్ కు చెందిన ఒక్క విద్యార్థి మాత్రం గైర్హాజర్ అయినట్లు తెలిపారు. వేసవి తాపం దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు త్రాగు నీటి వసతిని, అత్యవసర ఆరోగ్య సేవల్ని అందించుటకు గాను రెండు కేంద్రాల్లో ఏ ఎన్ ఎం లు అందుబాటులో ఉంటారని మండల విద్యాధికారి తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో, పరీక్షల నిర్వహణ సమయం లో ఇన్విజిలెటర్లు, సిబ్బంది సెల్ ఫోన్ వినియోగించరాదని ఆదేశించారు.

## అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని, వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని ప్రముఖ గ్రంధకర్త కెప్టెన్.డా.బి. మధుసుధన్ రెడ్డి అన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డితో కలిసి నగరంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ మైదానంలో "ఫ్లిక్కర్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల భగత్నగర్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని,అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తి తో ఉండాలని తెలుపుతూ వాటిపట్ల దృష్టి సారింపచేయాలని కోరారు. దేశచరిత్ర విభిన్న కళలకు విశిష్టమైనదని గుర్తుచేస్తూ మనదేశంలో ఉన్నటువంటి కళలు సాంప్రదాయాలు మరేదేశంలో అవలంబించరని చెప్పారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వహిస్తున్నామని, ప్రోత్సాహకాలను అందిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేసారు.నేడు అల్ఫోర్స్ తెలంగాణ విద్యారంగానికి తలమానికమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ వారి విద్యావిదానాలు చాలా మార్గదర్శకమని, అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధిపరుస్తు విద్యాభివృద్ధికి పర్యాయపదంగా మారారని అభివర్ణించారు.అనంతరం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ గత 35 సరౌలుగా తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి విశిష్ట సేవలు అందిస్తు తలమానికంగా నిలుస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులందరు ఉత్తమం ఉత్తమంగా స్థిరపడేలా అత్యుత్తమ శిక్షణనందిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో ప్రకటించిన ప్రతిష్ఠాత్మక పరీక్ష అయిన గేట్2025లో అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల,కళాశాలలో విద్యనభ్యసించిన యస్.హర్షిత్ రెడ్డి. ఆన్ఇండియా 60 ర్యాంకు సాధించిడం చాలా గొప్ప విషయమని తెలిపారు. గ్రూప్ 1, 2, 3 ఫలితాల్లో సైతం చాలా మంది అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం మా విద్య విదానానికి నిదర్శనమన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష ్యంవైపు అడుగులు వేయాలని కోరారు.వార్షిక ప్రణాళికల్లో భాగంగా నిర్వహించిన పలు పరీక్షలలో,ప్రతిభపాటవ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వావిలాల లో వైద్య ఆరోగ్య శిబిరం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది గ్రామపంచాయతి కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్లు పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ




వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణోగ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుంది కాబ్బటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు, కూలీలు అందరూ రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లినప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, ఎంపీడీఓ భీమేష్, జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ వరంగంటి రవి, డాక్టర్ రాజేష్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ కార్తీక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్లు పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ రత్న కుమారి, సదానందం, పంచాయితి కార్యదర్శి విష్ణు, ఏఎన్ఎంలు సౌందర్య, హైమావతి, మనో వికాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, ఆశా కార్యకర్తలు మంజుల, రాజమ్మ, రాజేశ్వరి, సువర్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన పదవ తరగతి పరీక్షలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు హుజురాబాద్ డివిజన్ లో ప్రశాంతంగా జరిగాయి. హుజురాబాద్ డివిజన్ లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో



మొత్తం 15 పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఉండగా 2358 మంది పిల్లలు పరీక్ష రాయాల్సి ఉండగా మొదటి రోజు 2353 మంది పరీక్షలు రాశారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. హుజురాబాద్ మండలంలో 10వ తరగతి వార్షిక పరీక్షలు వ్రాసే విద్యార్థుల కోసం నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాల తో పాటు చెల్పూర్ లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. 815 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని, నలుగురు ప్రైవేటు విద్యార్థులకు ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్లు హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ తెలిపారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరగడం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి సెంటర్ లో సిట్టింగ్ స్క్వాడ్ ను ప్రభుత్వం నియమించిందని అన్నారు. దీనికి తోడు పోలీస్ శాఖ ప్రతి సెంటర్ వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి పరీక్షలు సక్రమంగా జరిగే విధంగా చూశారు.

## పరిశుభ్రత ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుంది.....

### -- పరిశుభ్రత కై ప్రజలు సహకరించాలి

### -- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

పరిశుభ్రత ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, పరిశుభ్రత కోసం మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజలు సహకరించాలని అదనపు కలెక్టర్, హుజురాబాద్ మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా లోని సర్కిల్ లో ఆయన మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు చెత్త డబ్బాలు అందించారు. నూతన ట్రాక్టర్లకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజలు, వాకర్స్, విద్యార్థులతో కలిసి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ సభలో ఆయన మాట్లాడుతూ... పరిశుభ్రత ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, పరిశుభ్రత కోసం మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజలు సహకరించాలని కోరారు. హుజురాబాద్ చైతన్యవంతమైన ప్రాంతమని, ఆరోగ్య రక్షణలో కూడా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. హుజురాబాద్ పట్టణమును స్వచ్ఛ హుజురాబాద్ గా తీర్చిదిద్దుటకు గాను ప్రజలెవ్వరు కూడా చెత్తను రోడ్ల పై వేయకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. స్వచ్ఛ హుజురాబాద్ సక్సెస్ కావాలంటే తప్పనిసరిగా ప్రజల సహకారం అవసరమని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని అన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి ప్రజల సహకారం అవసరమని అన్నారు. ప్రతి రోజు కూరగాయలను, కిరాణ సామాగ్రిని కొనుగోలు చేయుటకు బట్ట సంచులను మాత్రమే వినియోగించాలని కోరారు. ఐఇసి ప్రత్యేక అధికారి ఫణి మాట్లాడుతూ అందరి సహకారంతో హుజురాబాద్ పట్టణాన్ని పరిశుభ్రత హుజురాబాద్ గా మార్చాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య మాట్లాడుతూ ఉద్యోగులు, ప్రజల సహకారంతో ఆస్తి పన్ను వసూలు లో 100 శాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే హుజురాబాద్ మున్సిపాలిటి ప్రత్యేక స్థానం పొందిందని, పరిశుభ్రత విషయంలో కూడా ప్రజలందరి సహకారంతో స్వచ్ఛ సర్వేక్షన్ లో ఘనత




సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా సేవ్ ద ట్రీస్ అధ్యక్షులు, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, కొన్ని రాజిరెడ్డి, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కబడ్డీ క్లబ్ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఏఈ సాంబరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జె. శ్రీకాంత్, ఎండి. రషీద్, సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, మెప్మా సిఎల్ఆర్పీ, ఆర్పి లు, పురపాలక సంఘ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## తండ్రి జ్ఞాపకార్థం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు చొక్కారపు శ్రీనివాస్ జ్ఞాపకార్థం తన కుమారుడు చింటు పరీక్ష సెంటర్ల వద్దకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. శుక్రవారం వివిధ ప్రాంతాల నుండి సుమారు వంద మంది విద్యార్థులను మూడు ప్యాసింజర్ ఆటోల ద్వారా పరీక్ష కేంద్రాల వద్దకు తరలించారు. ఆటోల్లో పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్న విధ్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా చింటు మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొలుగు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## మూఢ నమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి

### -- డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

మూఢనమ్మకాలు మనిషిని మనిషి లాగా ఉండనివ్వదని, మనిషిని మూర్ఖంగా మారుస్తుందని, అందుకే మూఢ నమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలని డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు



అన్నారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) గ్రామంలో చేతబడి, బాణామతి జరుగుతుందని, గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు సారధ్యంలో విలాసాగర్ గ్రామంలో గడపగడపకు చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ చేతబడి, బాణామతి వంటి మూఢ నమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని, అటువంటి వాటికి దూరంగా ఉండాలని, ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

## కమలాపూర్ లో ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు ప్రారంభం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలో ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. నాలుగు సెంటర్లలో పరీక్షలు జరుగుతుండగా, జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ కమలాపూర్ నందు 200 మంది విద్యార్థులకు 199 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, ఒక విద్యార్థి గైర్హాజరయ్యాడు. జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ కమలాపూర్ నందు 142 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. తెలంగాణ మోడల్ స్కూల్ కమలాపూర్ నందు 180 మంది విద్యార్థులు, జడ్పిహెచ్ఎస్ శనిగరం నందు 98 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని చీఫ్ సూపరిండెంట్ లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరగగా చాలా మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు గంట ముందే ఎగ్జామ్ సెంటర్లకు చేరుకున్నారు. విద్యార్థుల హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రాల్లోకి సిబ్బంది అనుమతించారు. కమలాపూర్ మండలంలోని నాలుగు సెంటర్ల వద్ద పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేశామని సిఐ హరికృష్ణ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరంలో ఉన్న షాపులను మూసివేశారు. నాలుగు సెంటర్లలో ప్రశాంతత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.



పెద్దపల్లి వార్త

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాటాలు నిర్మిద్దాం

గోదావరిఖని, ప్రభాతవార్త:



.భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలకై పోరాటాలు నిర్మిద్దామని పివైఎల్ రాష్ట్ర నాయకులు ఆర్మూర్ల తిరుపతి, జిల్లా అధ్యక్షుడు కె.ధర్మేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతి సభ పోస్టర్లను పివైఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పివైఎల్, పిడిఎస్‌యుల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్‌ల 94వ వర్ధంతి సభలను ఈనెల 23 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా జరపాలని, ముఖ్యంగా యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సామ్రాజ్యవాదానికి భారత విద్యార్థి నిరుద్యోగులపై ట్రంపు దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడాలని, బిజెపి మతోన్మాద పాపిష్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్, మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, పివైఎల్, ఐఎఫ్‌టియు నాయకులు ఆర్.రాయమల్లు, గుండు రాజయ్య, కె.మహేందర్, ఈదునూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఓసిపి 5 కార్మికులను కలిసిన సిఐటియు నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో ఓసిపి 5 కార్మికులను యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ జీతాలను తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధి కోసం 20, 30 సంవత్సరాలుగా అండర్ గ్రౌండ్‌లో పని చేస్తే వయస్సు పైబడి దిగిపోయే క్రమంలో సర్ఫేస్ డిపార్ట్మెంట్లలో, ఓసిపిలలో పని చేయడం కోసం యాజమాన్యం నోటీసు బోర్డు ద్వారా తెలియజేస్తే అప్లికేషన్ పెట్టుకున్న పాపానికి సర్ఫేస్ పేరుతో యాజమాన్యం తన అవసరాల నిమిత్తమే ఓపెన్ కాస్ట్‌లలో ఖాళీలను భర్తీ చేయడానికి అండర్ గ్రౌండ్ కార్మికుల నుంచి అప్లికేషన్లను కోరుతూ తీరా కార్మికులు సర్ఫేస్ వస్తే 20 సంవత్సరాల పైగా చేసిన సర్వీస్ లింకుడు ప్రమోషన్ (ఎస్ఎలిపి) ఇంక్రిమెంట్లతో సహా కట్ చేయడం వలన ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అంతేకాకుండా బేసిక్ తగ్గడం వలన వారి పెన్షన్ గ్రాట్యూటీ కూడా తగ్గి దీర్ఘకాలికంగా నష్టపోయే అవకాశం ఉందని, యాజమాన్యం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వలన కొత్తగా చేరుతున్న యువ కార్మికులు కూడా ప్రమోషన్లు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఆలోచించి సర్ఫేస్ పెట్టుకోమని నోటీసు బోర్డు వేసినప్పుడు వేజ్ ప్రొడక్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టి బేసిక్‌లు నష్టపోయిన కార్మికుల సమస్యలను యజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, ఫిట్ కార్యదర్శి ఈద వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, బి.ప్రవీణ్, అడిచర్ల మల్లేశం తదితరులున్నారు.



# సిఎంను కలిసిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శుక్రవారం కలిశారు. రామగుండం నియోజకవర్గ సమస్యలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలు, మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులు, రామగుండం పారిశ్రామికాభివృద్ధి, పట్టణ ప్రగతి, రోడ్లు, డ్రైనేజీ, గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్య సేవల విస్తరణ వంటి అంశాలపై మాట్లాడారు. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ముఖ్యంగా సింగరేణి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సిఎం హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

## తొలి రోజు 99.87శాతం మంది విద్యార్థులు

## హాజరు అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు రామగిరి మండలంలోని వాణి హైస్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87శాతం ఉందని అన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

గోదావరిఖని, ప్రభాతవార్త:

అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయిన సందర్భంగా ఎంఆర్‌పిఎస్ కార్పొరేషన్ కన్వీనర్ ఇరుగురాల శివకుమార్, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కన్నూరి ధర్మేందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి గురువారం రాత్రి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడిపల్లి దశరథం, కాంపల్లి శ్రీనివాస్, కాసిపేట రాజయ్య, ఎదునూరి కొమురన్న, కనుకుంట్ల నారాయణ, ఈదునూరి శంకర్, ఎల్లాస్వామి, దూడపాక మధునయ్య, మొగిలి, కాదాసి శంకర్, రాచర్ల రాజేశం, జనగామ శివ రాం తదితరులున్నారు.

# మండలంలో లెప్రసి అనుమానిత సర్వేలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాలలో గర్రెపల్లి పి హెచ్ ఎస్ సి వైద్యాధికారి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో లెప్రసీ అనుమానిత సర్వే ఇంటింటికి తిరిగి నిర్వహిస్తున్నారు. సర్వే లో భాగంగా శుక్రవారం కాట్నపల్లి గ్రామంలో ఎల్సిడిసి చేపట్టారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గ్రామంలో ఇంటింటికి తిరిగి కుటుంబం లో ఉన్న వారందరికీ పరీక్షలు నిర్వహించారు. సర్వే లో సూపర్ వైజర్ వెంకట్ రెడ్డి, ఏ ఎన్ ఎం కవిత, ఆశాలు విజయ, లావణ్య పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

జూలపల్లి,ప్రభాతవార్త:

విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించగా,ఈ మేరకు శుక్రవారం రోజున జూలపల్లి మండలం నుండి 243 మంది విద్యార్థులు ఉండగా మొత్తం 243 మంది హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో శ్రీవాణి విద్యార్థుల విజయకేతనం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలలో సుల్తానాబాద్ లోని శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. డిగ్రీ ఐదవ సెమిస్టర్ బిఎస్ సి ఎంపిసిఎస్ విభాగంలో 9.0 తో మేకల మనుష ప్రథమ స్థానంలో నిలిచింది. బిఎస్సి బిజెడ్ సి విభాగంలో 8.76 తో అక్షయ ప్రథమ స్థానంలో నిలవగా బికామ్ కంప్యూటర్ విభాగంలో 8.69 తో నోముల భావన ప్రథమ స్థానంలో, డిగ్రీ మూడవ సెమిస్టర్ బికాం కంప్యూటర్ విభాగంలో 8. గొడుగు జ్ఞానేశ్వరి ప్రథమ స్థానంలో నిలిచారు. బిఎస్సి బి జెడ్ సి భాగంలో 8.28 తో వైష్ణవి ప్రథమ స్థానంలో బిఎస్సి ఎంపీసీఎస్ విభాగంలో లో 7.88 తో దేశెట్టి వర్షిత ప్రథమస్థానంలో, డిగ్రీ మొదటి సెమిస్టర్ లో బీకాం కంప్యూటర్ విభాగంలో 8.6 తో కలువల రంజిత్ కుమార్ ప్రథమ స్థానంలో , బిఎస్సి బీజెడ్ సి భాగంలో 7.73 తో మంద సాత్విక ప్రథమ స్థానంలో, బిఎస్సి ఎంపీసీఎస్ విభాగంలో 7.33 తో చిక్కుడు లావణ్య ప్రథమస్థానంలో నిలిచారు. విద్యార్థులను శుక్రవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ , కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఐఎన్‌టియుసి జిల్లా సెక్రటరీ సాంబారి రాజేష్


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐఎన్‌టి యుసి జిల్లా సెక్రటరీ సాంబారి రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పనలో బాసట అవుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాస్ పథకం అమలుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు పెద్దపల్లి జిల్లా నిరుద్యోగ యువతీ యువకుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తుందని, దీని ద్వారా నాలుగు లక్షల వరకు ఆర్థిక సహాయం ఆయా వర్గాలకు కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతుందని అన్నారు.

# భద్రాద్రి రామునికి తలంబ్రాలు వలిచే కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని మార్కండేయకాలనీలోని మార్కండేయ శివాలయంలో భద్రాద్రి రామునికి తలంబ్రాలు వలిచే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 108 మంది ముత్తైదువులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వలిచిన తలంబ్రాలను నేడు భద్రాచలంలో అప్పగించడం జరుగుతుందని తెలిపారు. మార్కండేయ శివాలయంలో ఈ కార్యక్రమం చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని మహిళా భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దుర్గా వాహిని మాతృశక్తి జిల్లా సహ సమయోజక అన్నపూర్ణ, ఇంద్ర, విహెచ్‌పి సభ్యులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి బండారి రాజమల్లు, ఉపాధ్యక్షులు తాటిపాముల రాజేష్, లెంకల రాజిరెడ్డి, తోకల మల్లయ్య, బోయిరి కొమరయ్య, బత్తుల నారాయణ పాల్గొన్నారు.

# మార్కెట్లో తడిసిన వరి ధాన్యం

**పొట్ట దశలో పంట పొలాలు**

**ఆందోళన చెందుతున్న అన్నదాతలు**

చొప్పదండి ప్రభాతవార్త





చ్తొప్పదండి మండలంలో భారీ వర్షం కురవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు శుక్రవారం సాయంత్రం అకాల వర్షం రావడంతో అన్నదాతలు ఆందోళన చెందారు చొప్పదండి పట్టణంలోని జువ్వడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ యార్డులో వారి ధాన్యం నీటి వరదకు కొట్టుకొని పోయింది బస్తాలు వర్షం కి తడిసి ముద్దయినాయి దాన్యము రైతుల నుండి తూకం వేసిన తర్వాత వర్షం రావడంతో రైతులు ఒకంతకు మేలు జరిగిందని చెప్పవచ్చు. చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో వర్షం విస్తృతంగా కురిసింది మండలంలో 18,500 ఎకరాల వరకు వరి సాగును చేశారు 2100 ఎకరాలు మొక్కజొన్న సాగు చేశారు వాటర్ మిలన్ 80 ఎకరాలు మిర్చి 120 ఎకరాలు సాగు చేయగా మండలంలో 200 ఎకరాల వరకు మామిడి తోటలు ఉన్నాయి వర్షం భారీగా పడడంతో మామిడికాయ రాలే అవకాశం ఉందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు వరి పంట పొట్ట దశలో కొన్ని పొలాలు ఉండగా మరికొన్ని కోతకు చేరువగా ఉన్నాయి భారీ వర్షంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు పంటలను నష్టపోతే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని

# రైతు సమస్యలపై మాట్లాడే అర్హత సుంకే రవి శంకర్ కు లేదు

**హంతకుడే సంతాప సభ నిర్వహించినట్లు ఉంది**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**

చొప్పదండి ప్రభాతవార్త

రైతు సమస్యలపై మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు లేదని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలోని మల్లన్నపల్లెలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎండిన పంట పొలాలను పరిశీలించడం చూస్తుంటే హంతకుడే సంతాపసభ పెట్టినట్లుందని విమర్శించారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు మీ దగ్గరికొస్తే వడగండ్ల వానలు పడి నష్టపోయారు అనుకోండన్న మీ మాటలను ఈ నియోజకవర్గ రైతులు ఇంకా మర్చి పోలేదన్నారు. వరదకాలువకు తూములు ఏర్పాటు చేసి నాన్ కమాండ్ ఏరియాకు నీరు అందిస్తామని అట్టహాసంగా అప్పటి మంత్రి ఈటెల రాజేందర్ తో కలిసి శంకుస్థాపన చేసి తట్టెడు మట్టి కూడా తీయలేని నువ్వు రైతుల కోసం మాట్లాడటం నవ్వొచ్చే అంశమన్నారు. వడగళ్ల వానలతో నియోజకవర్గంలో నష్టపోయిన రైతులకు నష్టరిహారం చెల్లిస్తామని సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ రామడుగులో ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకోలేదని, అప్పుడే రైతుల పట్ల నీకున్న సోయి ఏపాటిదో తెలిసిందన్నారు. కానీ మా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గెలిచిన వెంటనే



వరద కాలువకు తూము పనులను గుమ్లాపూర్ గ్రామంలో భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి నియోజకవర్గంలోని 26 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులను ప్రారంభించడంతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని నిత్యం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఏదో రైతులు, ప్రజలు నన్ను మర్చిపోయేలా ఉన్నారని కపట ప్రేమ చూపిస్తూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావ్ కానీ నీ హయాంలో ఒక్క రైతును ఆదుకున్న పాపాన పోలేదన్నారు.

# ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన వంశీకృష్ణ

గంగాధర ప్రభాత వార్త



గంగాధర మండలం పోలీస్ స్టేషన్ కి బదిలీపై వచ్చిన జీ.వంశీకృష్ణ శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు గమనించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలు వాడిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం పంపించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం ముత్యంపేట బ్లాక్ ఆఫీస్ సమీపంలో ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన మాలువే లక్షి ్మ మూడు రోజుల క్రితం మృతి చెందగా, విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం 5 వేల రూపాయలను స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ దారం ఆది రెడ్డి, నాయకులు మేక లక్ష ్మణ్, బాలే శ్రీనివాస్ ,తాళ్ల హరినాథ్, కొండబత్తిని అనిల్ కుమార్, ముత్యం రెడ్డి కనుకుంట్ల రాజయ్య దేవయ్య పాల్గొన్నారు



# వంట సామాగ్రిని అందించిన తహశీల్దార్ నవీన్ కుమార్

చొప్పదండి ప్రభాత వార్త



మ్తండల పరిధిలోని గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట సామాగ్రి చెడిపోవడంతో మండల తాసిల్దార్ పి నవీన్ కుమార్ తన సొంత ఖర్చుతో 20వేలకు పైగా విలువైన వంట సామాగ్రిని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అందజేశారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండలంలోని గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గతంలోసందర్శించగా మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంట సామాగ్రి పాడైపోయిందని పాఠశాల యాజమాన్య కమిటీ కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్ కు అవసరమైన సామాగ్రి అందించాలని సూచించారు. ఆయన స్వంతంగా ఇరవై వేల రూపాయల విలువైన మధ్యాహ్న భోజన వంట సామాగ్రిని పాఠశాలకు అందచేశారు. ఈకార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ రాజేందర్, సతీష్, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఈ సందర్భంగా తహసిల్దార్ పి.నవీన్ కుమార్ ను పలువురు ప్రత్యేకంగా అభినందించారు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు

# నిరుపేద మహిళలకు మన విధి యూత్ సభ్యుల చేయూత

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రానికి చెందిన సట్ట లత అనే నిరుపేద మూడేళ్ల క్రితం భర్తను కోల్పో గా, బీడీలు చుట్టుకుంటూ జీవనం గడుపుతున్న ఆమె ఇల్లు ఇటీవల అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయి నిరాశ్రురాలు కాగా, ఆమె కుటుంబానికి స్థానిక బోయవాడకు చెందిన మన విధి యూత్ సభ్యులు శుక్రవారం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు,

# చొప్పదండి వార్త



# ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మామిడాల సురేందర్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి ఎస్సైగా మామిడాల సురేందర్ శుక్రవారం పదవి బాధ్యతలను స్వీకరించారు చొప్పదండిలో ఎస్సైగా విధులు నిర్వహించిన గొల్లపల్లి అనూష ను పోలీస్ కమిషనర్ కు అటాచ్డ్ చేశారు ఈ మేరకు ఎస్సైగా మామిడాల సురేందర్ బాధ్యతలను స్వీకరించి మాట్లాడారు చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు మండలంలోని ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించాలని కోరారు నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు బాధ్యతలను స్వీకరించిన అనంతరం కరీంనగర్ వెళ్లి పోలీస్ కమిషనర్ను ఏసీపీని ఆయన కలిశారు

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలను భవితకు పంపించాలి

చొప్పదండి ప్రభాతవార్త




ప్రత్యేక అవసరాలు గల పిల్లలను తల్లిదండ్రులు తప్పకుండా చొప్పదండి పట్టణంలోని హరి కిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉన్న భవిత పాఠశాలకు పంపించాలని మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షి తులు కోరారు ఈ మేరకు పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు జిల్లా కలెక్టర్ తప్పకుండా తమ పిల్లలను భవిత సెంటర్ కు పంపించాలని కోరినట్లు తెలిపారు పైలెట్ ప్రాజెక్టుగా విద్యార్థులను భవిత సెంటర్కు చేరవేసేందుకు రవాణా సదుపాయాన్ని ఏర్పాటు చేసేలా ఆదేశాలు జిల్లా కలెక్టర్ అందజేసినట్లు తెలిపారు ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయనున్నట్లు పేర్కొన్నారు ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు రోజువారి పనుల వలన పిల్లలను భవితకు తీసుకురాలేకపోతున్నారని అందువల్ల వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగిలి అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఆ పిల్లలకు రవాణా సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భవిత ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్ కట్టెకోళ్ల పద్మ పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# అలరించిన హనుమాన్ భజన మండలి పాటలు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని హనుమాన్ భజన మండలి సభ్యులుకరీంనగర్ లోని టీటీడీ కళ్యాణమండపం సుదర్శన యజ్ఞము సందర్భంగా ఆలపించిన పాటలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ మేరకుచొప్పదండిలోని హనుమాన్ భజన మండలి వారిని ఆహ్వానించగావీరు తమ పాటలతో హరిసంకీర్తనలతో భక్తులను ఆనందింప చేశారు వీరిని యజ్ఞ నిర్వాహకులు గుండా రాధా కిషన్ గురు స్వామి అందర్నీ ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు ఈ కార్యక్రమంలో చీకట్ల లచ్చయ్య డోలక్ రాజు దండే రవీందర్ గురుదాస్ మిట్టపల్లి శంకరయ్య మరియు మరియు చొప్పదండిలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి గుర్రం జయప్రద భీమనాతిని విజయలక్షి ్మ పెంచికల రమాదేవి జననీ దేవి గుర్రాల తిరుమల బొడ్ల సరోజన తదితర భక్తులు పాల్గొన్నారు



# బిజెపి ఆధ్వర్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వేములవాడ రూరల్ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ కో కన్వీనర్ రెడ్డి హాజరయ్యారుఈ సందర్భంగా రూరల్ మండల బిజెపి అధ్యక్షులు పరమేష్ మాట్లాడుతూ భారతదేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల దేశానికి ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని జెమిలి ఎన్నికల పై పార్టీ ఆధ్వర్యంలో అవగాహన సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో తరచుగా ఎన్నికలు రావడం వల్ల పాలనలో సమస్యలు వస్తున్నాయని, ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రభుత్వ సిబ్బంది తరచుగా ఎన్నికలలో విధులు నిర్వహించడం వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందులు అవుతున్నాయని, ఆర్థిక భారాన్ని తప్పించుకునేందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ అమలు చేయాలని కోరారు. జెమిలి ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ మల్లేశం ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ ,సోషల్ మీడియా కన్వీనర్ పెద్దపెల్లి మనోజ్ తో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు తరచూ ఎన్నికల నిర్వహించారు అంటే ప్రభుత్వ ఉద్యోగులైనటువంటి టీచర్లు పోలీసులు అనేక శాఖలో పనిచేసే అధికారులను ఈ ఎన్నికలు కేటాయించడం వల్ల వారి వారి విధులకు ఆటంకాలు కలిగి సామాన్య ప్రజలకి ఇబ్బంది కలుగుతుంది, అదేవిధంగా దేశంలో ఎప్పుడూ ఏదో ఒక చోట ఎలక్షన్స్ జరుగుతూ ఉంటే ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడును తగ్గే ప్రమాదం ఉంటుంది దేశ ఆర్థిక వ్యవస్థకు చాలా ప్రమాదకరం రాజకీయ పార్టీలు ఎక్కువ సమయం పాలనపై కేటాయించలేక పోతాయి తరచూ ఎలక్షన్స్ వాటి వ్యూహాల్లో మునిగి పోవడం వల్ల పాలన దాడి తప్పదు అయితే దీన్ని అమలు చేయడానికి కూడా కొన్ని సవాళ్లు ఉన్నాయి వాటిలో ముఖ్యంగా రాజ్యాంగ మార్పు అవసరం ప్రాంతీయ పార్టీలు దీనిని వ్యతిరేకిస్తాయి దాన్ని అధిగమించి ప్రజల్లోకి పూర్తి స్థాయిగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు బండ మల్లేశం గారు ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ సోషల్ మీడియా కన్వీనర్ పెద్దపెల్లి మనోజ్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

## అకాల వర్షం...అపార నష్టం

చందుర్తి,మార్చి 21: ప్రభాతవార్త:

అకాల వర్షం మండల వ్యాప్తంగా అపార నష్టాన్ని,కష్టాన్ని తెచ్చిపెట్టింది. శుక్రవారం సాయంత్రం కురిసిన బలమైన ఈదురు గాలులతో కూడిన వానకు పంటలు దెబ్బతిన్నాయి. చందుర్తి మండల కేంద్రంతో పాటు,మల్యాల, తిమ్మాపూర్, రామన్నపేట,నర్సింగాపూర్, రామారావు పల్లె బండపల్లి, గ్రామాలలో సుమారు రెండు గంటపాటు కురిసిన వర్షానికి పలువురు రైతులకు చెందిన వరి పంట నేల రాలి పోయింది. పంట చేతి కందే సమయంలో బలమైన ఈదురు గాలులతో కూడిన వానలకు నష్టపోవడంతో రైతులు కంటతడి పెట్టారు. పలుచోట్ల దిగుబడి దశలో ఉన్న మామిడికాయలు కాస్త రాలిపోయి మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. సుమారు గంటపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారి మల్యాల



మూలమలుపు వద్ద ఓ చెట్టు నేలకొరిగింది. ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం ఏర్పడ డంతో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అంజయ్య, సిబ్బందితో కలిసి చెట్టును తొలగించారు.

## సీసీ కెమెరాలు తప్పనిసరి

### డి.ఎస్.పి. డి. రఘు చందర్

బుగ్గారం - ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని యశ్వంతరావుపేట గ్రామంలో మజీద్ ఈక్యూబా నందు ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇఫ్తార్ విందుకు జగిత్యాల డిఎస్పి డీ. రఘు చందర్ , ధర్మపురి సిఐ ఏ .రాం నరసింహా రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ రఘు చందర్. మాట్లాడుతూ ఎస్పి శ్రీ అశోక్ కుమార్ సూచనల మేరకు ప్రతి ప్రార్థన స్థలంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అని, సీసీ కెమెరాల ఏర్పాటు ప్రతి ఒక్కరి బాధ్యత ఒక సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానం అన్నారు కార్యక్రమంలో ధర్మపురి సీఐ.ఏ . రాం నరసింహా రెడ్డి, బుగ్గారం ఎస్ ఐ ఎం. శ్రీధర్ రెడ్డి, మసీద్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ధర్మపురిలో అకాల వర్షం

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండల కేంద్రంలో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం అకాల వర్షం కురిసింది.సాయంత్రం వేళలో కొద్దిపాటి చినుకులు పడగా, రాత్రి వేళలో అరగంట పాటు వర్షాకాలాన్ని తలపించేలాగా వర్షం కురిసింది. మండలంలోని రాయపట్నం గ్రామంలో వడగండ్ల వర్షం కురవగా ప్రయాణికులు కాసేపు అసౌకర్యానికి గురయ్యారు.

## దర్గాకు తాళం పాత వీడియోనే

### - వైరల్ చేస్తే కఠిన చర్యలు

– పట్టణ సిఐ వీర ప్రసాద్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ దేవస్థానంలో దర్గాకు తాళం వేస్తున్నట్లు వస్తున్న వీడియో గతంకు సంబంధించినదని వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ వీడియో ఈ మధ్యే జరిగిందంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియో అవాస్తవమని, గతంలో జరిగిన సన్నివేశాన్ని ప్రస్తుతం జరిగినట్లుగా సామాజిక మాధ్యల్లో వైరల్ చేస్తూ, తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. గతంలోని వీడియోను వైరల్ చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పూర్తి సమాచారం తెలుసుకోకుండా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ప్రజలు సోషల్ మీడియా వేదికగా వచ్చే అవాస్తవాలు నమ్మవద్దని తెలిపారు.

## యువత మత్తువదిలి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

వీర్నపల్లి ప్రభాత వార్త:

క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొదిస్తాయని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మండల కేంద్రంలోని ఫారెస్ట్ ఆఫీస్ ల ఎదురుగ ఉన్న మైదానంలో ప్రారంభమైన భగత్ సింగ్ స్మారక విద్యార్థి, యువజనోత్సవాల సందర్భంగా డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబొత్సవ కార్యక్రమంలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఒకవైపు విద్యార్థి యువజనుల సమస్యల పరిష్కారానికై ఉద్యమాలు, పోరాటాలు చేస్తూనే మరోవైపు విద్యార్థి, యువతలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికితీసేందుకు, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు సేవా కార్యక్రమాలు చేయడంలో కూడా డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ముందుంటుందన్నారు ప్రభుత్వాలు క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి క్రీడాకారులను ప్రోత్సహించలన్నారుఅదేవిధంగాఅనేకమంది విద్యార్థులు, యువత గంజాయికి డ్రగ్స్ కు బానిసలుగా మారి బంగారం లాంటి తమ భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు మహేష్,మల్లారపు అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యకులు జాలపల్లి మనోజ్ కుమార్,డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు దినకర్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వినయ్,అధ్యక్షులు రాభిన్సన్,కిరణ్, రాహుల్,వర్షిత్,బన్నీ పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## వేములవాడ అర్బన్ బిజెపి ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ బిజెపి నాయకులు ఆడెపు రవీందర్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండల శాఖ అధ్యక్షులు బుర్ర శేఖర్ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశం చీర్లవంచ గ్రామంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్మన్, సీనియర్ బిజెపి నాయకులు ఆడెపు రవీందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా బుర్ర శేఖర్ మాట్లాడుతూ దేశంలో తరచుగా ఎన్నికలు రావడం వల్ల ఆర్థికంగా ఎంతో నష్టం ఉంటుందని ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల దేశంతో పాటు వివిధ పార్టీలకు ఆర్థికంగా ఎంతో మేలు జరగడంతో పాలనాపరమైన ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బిజెపి నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ ,మండల ప్రధాన కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షులు జింక శ్రీనివాస్, బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎరుగోక్కుల రమేష్,కార్యదర్శులు కొలునురి సంజీవ్ రెడ్డి, రెడ్డవెని శ్రీనివాస్, బూర శేఖర్, అధికార ప్రతినిధి విశ్వనాథం శ్రీధర్, కోశాధికారి సోలంకి అరవింద్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకంలో రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన తొలగించాలి

### –వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాలో రేషన్ కార్డ్ తప్పనిసరి చేయడం వల్ల అనేకమంది యువత నష్టపోతున్నారని వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ అన్నారు శుక్రవారం ఆయన వేములవాడలో మాట్లాడుతూ నిరుద్యోగులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో రేషన్ కార్డు తప్పనిసరి అంటూ చెప్పడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో రేషన్ కార్డ్ లు ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం లో కొత్త రేషన్ కార్డు అప్లై చేయడం కోసం పాత రేషన్ కార్డులో పేర్లను తొలగించారని అనేకమంది నిరుద్యోగులు రాజీవ్ యువ వికాస్ అప్లై చేయలేకపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజీవ్ యువ వికాసం పథకంలో రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధనని ఎత్తివేయాలని కోరారు.

## ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

.రామగుండం రైల్వే స్టేషన్‌కు శుక్రవారం వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైజెన్‌కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు రేణికుంట్ల నరేంద్రలు పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే కోల్ ఇండస్ట్రియల్ ఏరియాగా, కోల్ కారిడార్గా పేరొందిన ప్రాంతం రామగుండం అని, రామగుండం రైల్వే స్టేషన్ నాల్గవ అతి పెద్ద స్టేషన్‌గా పేరొందిందని తెలిపారు. రామగుండం రైల్వే స్టేషన్‌లో భాగ్య నగర్ రైలు తర్వాత సికింద్రాబాద్ వెళ్లేందుకు నూతన రైలు ప్రారంభించాలని, నవ జీవన్, హమ్ సఫర్, తమిళనాడు, జైపూర్, దక్షి ణ్ రైళ్లను రామగుండం స్టేషన్‌లో నిలుపుదలకు అనుమతి ఇవ్వాలని, అదేవిధంగా రామగుండంలో రైల్వే ఆధారిత పరిశ్రమల స్థాపన ఏర్పాటు చేయాలని ఈ వినతి ద్వారా కోరారు.

# బడ్జెట్‌లో మంథనికి మొండిచేయి చూపిన మంత్రి

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని ప్రభావార్త:



అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం మంత్రి శ్రీధర్‌బాబుకు కల్పించిన మంథని ప్రజలకు రాష్ట్ర బడ్జెట్‌లో ఆయన మొండి చేయి చూపించారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజ గృహాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 5 సార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన మంథని నియోజకవర్గానికి బడ్జెట్‌లో ఒక్కరూపాయి కేటాయించ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పిస్తామని మాట ఇచ్చారని, కానీ బడ్జెట్‌లో మాత్రం కేటాయింపులు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం, అనేక ఔషధ మూలికలు లభించే రామగిరి ఖిల్లాను అభివృద్ధి చేస్తానని, ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని మెడికల్ కళాశాల తీసుకువస్తానని హామీ ఇచ్చినను బడ్జెట్ లో కేటాయింపు లేదన్నారు. పోతారం లిఫ్ట్ అయితే ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందుతుందనే ఆలోచనతో ఆనాడు సింగరేణి అధికారులతో మాట్లాడటం జరిగిందని, ఆనాడు ప్రతిపాదనలు కూడా చేశామని ఆయనగుర్తు చేశారు. కానీ మంత్రిగా పోతారం లిఫ్ట్ గురించి ఊసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చిన్న కాళేశ్వరం ను ఏడాదిలోగా పూర్తి చేస్తామని మంత్రి హోదాలో మాట్లాడి ఇప్పటి వరకు ప్రతిపాదనలు చేయకపోగా ఒక్క ఎకరం భూమి కూడా సేకరణ చేయలేదన్నారు. అనంతరం మంథని పట్టణంలోని రాజాగృహ లో మంథని నియోజకవర్గంలోని అన్ని మండల నాయకులతో 23 న కరీంనగర్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారి సమావేశం గురించి నాయకులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, రాజు గౌడ్, ఆరో పెల్లి కుమార్, శంకర్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంథని వార్త



## ప్రజా పాలనలో అక్రమ అరెస్టులను ఖండించండి

### బూడిద గణేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రజా పాలనలో అక్రమ అరెస్టులను ప్రతి ఒక్కరు ఖండించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుచున్న తరుణంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం లో భాగంగా శుక్రవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ను పోలీసులు అరెస్టు చేసి మంథని పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక కర్షకులను నిరాశపరిచిందని అన్నారు విద్య వైద్య రంగాలకు అనుకున్న మేర నిధులు కేటాయించలేదని ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలకు ప్రస్తుత బడ్జెట్ లో ప్రవేశపెట్టిన అంశాలకు పొంతనలేదని భవిష్యత్తులో 6 గ్యారంటీ పథకాలు అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు ఉపాధి పథకానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా ప్రకారం నిధులను కేటాయించ లేదని ఇందిరమ్మ ఇళ్లకు సరిపడా నిధులు కేటాయించలేదని మహిళలకు రూ. 2500 ఆర్థిక సహాయం అనే అంశం ప్రస్తావించలేదని ఈ బడ్జెట్ గ్రామీణ కర్షకులను కార్మికులను నిరాశ పరిచిందన్నారు. ఈ బడ్జెట్ ను పున సమీక్ష చేయాలని ప్రజాపాలన పేరుతో అక్రమ అరెస్టులు చేయడం సరికాదని అన్నారు.

# మౌలిక వసతులు కల్పించి, రైళ్ల హాల్టింగ్ కృషి చేయాలని వినతి

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి రైల్వేస్టేషన్లో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులైన తాగు నీరు, మరుగుదొడ్లు అదేవిధంగా ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వలన ప్రయాణికులు ఇబ్బంది పడకుండా షెడ్లు ఏర్పాటు చేయాలనీ స్టేషన్ ఆవరణలో ఇరువైపులా చెట్లు నాటించి పర్యావరణాన్ని కాపాడాలని అలాగే తిరుపతి దర్శనానికి వెళ్ళు ప్రయాణికులకు అదేవిధంగా బల్లార్షాకు వెళుతున్న ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున తిరుపతి ఎక్స్‌ప్రెస్ ను, అలాగే కరోనా సమయంలో అజ్నీ ప్యాసింజర్ రద్దు చేసినారు ఆ ప్యాసింజర్ ను పునరుద్ధరించనారు కావున పోత్కపల్లి రైల్వే స్టేషన్ లో తిరుపతి ఎక్స్‌ప్రెస్ ను, అజ్నీ ప్యాసింజర్ రైళ్ల హాల్టింగ్ కు కృషి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైను కు వినతి పత్రం అందజేసినారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డి రజినీకాంత్ గౌడ్, పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు మేడిచెలిమెల వేణుగోపాల్, మేకల అనిల్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను శుక్రవారం రోజున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు గుల్లకోట గ్రామానికి చెందిన బుర్ర శంకరయ్య గౌడ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి కుటుంబాన్ని పరామర్శించారు అలాగే ,చర్లపల్లి గ్రామానికి చెందిన శేర సత్తయ్య కు ఇటీవలే బ్రెన్ చికిత్స కావడం తో వారిని కూడా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు,వీరి వెంట. పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ రాజారాం పల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు గాజుల మల్లేశం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ మారం జలెంధర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ కారులు పడిదం వెంకటేష్ ,నారాయణ జానీ ,తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మండలంలో మొత్తం 183 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, దరియాపూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థుల కోసం పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొదటి రోజు విద్యార్థులు తెలుగు పరీక్ష జరుగగా 183 మంది విద్యార్థులకు గాను 183 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ హరి ప్రసాద్ తెలిపారు. ఉదయాన్నే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకొని నోటీసు బోర్డు అంటించిన తమ తమ హాల్ టికెట్ నెంబర్లను చూసుకొని పరీక్ష కేంద్రంలోకి వెళ్లారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తన సిబ్బందితో కలిసి బందోబస్తు చేపట్టారు.

## 25న శ్రీ కోదండ రామాలయ ద్వితీయ వార్షికోత్సవం

### - ఆహ్వాన కరపత్రాల ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త.



ఈ నెల 25న ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయం ద్వితీయ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం లక్కారం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో ఆలయ ద్వితీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శ్రీకోదండ రామాలయ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యజ్ఞాచార్యులు కె.శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి బ్రహ్మోత్సవం, కుంభాభిషేకం, అగ్నిప్రతిష్ట, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహోత్సవానికి భక్తుజనులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంజాల కుమారస్వామి, మాదాసి రమేష్, వీరగోని సారయ్య, కాసిపేట మధునయ్య, నాగుల మల్యాల మల్లేశం, ఈశ్వరోజు చంద్రమౌళి, బర్ల కుమార్, కిలిషెట్టి సదానందం, పందిల్ల రాజయ్య, రామగిరి రాజబాబు, బర్ల రాజగట్టయ్య, మాతంగి నారాయణ, బూడిద చంద్రయ్య తదితరులున్నారు.

## పట్టుదలతో చదివి కొలువులు సాధించి..

### -నాలుగు ఉద్యోగాలు సాధించిన నాగేపల్లి యువకుడు

### -పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న జీవన్ ప్రసాద్

రామగిరి ప్రభాతవార్త:



ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించేందుకు చాలా కష్టంగా ఉన్న ఈ రోజుల్లో ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి సత్తా చాటాడు రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన యువకుడు మాదిడి జీవన్ ప్రసాద్. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివిన జీవన్ నాలుగు సంవత్సరాల క్రిందట తొలి ప్రయత్నం లోనే పంచాయతీ కార్యదర్శి గా ఉద్యోగం సాధించాడు. అంతటితో ఆగకుండా గ్రూప్1 కొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. సమయం దొరికినప్పుడల్లా పుస్తకాలతో కుస్తీపడ్డాడు. గ్రూప్ 4 లో ఉద్యోగం సంపాదించాడు. ఆ తరువాత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్గా స్టేట్ ఫోర్త్ ర్యాంక్ సెలెక్ట్ అయ్యాడు. అంతేకాకుండా ఇటీవలే విడుదలైన గ్రూప్ త్రీ ఫలితాల్లో కూడా మళ్లీ ఉద్యోగం సాధించాడు. ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన జీవన్ ప్రసాద్ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపిస్తున్న జీవన్ ప్రసాద్ ను ఈ సందర్భంగా తోటి మిత్రులు,గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చివరగా గ్రూప్1 కొట్టడమే తన లక్ష్యం అని తెలిపాడు.

## మొదటి రోజు ప్రశాంతంగా ప్రారంభమైమన పదవ తరగతి పరీక్షలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

శుక్రవారం నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. జమ్మికుంట పట్టణంలో పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9.30 గంటల నుండి 12.30 గంటల వరకు పరీక్షలు కాగా 9 గంటలకు విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. జమ్మికుంట పట్టణంలో ఐదు పరీక్ష కేంద్రాలు, వావిలాలలో ఒక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. పరీక్షకు 1048 మంది విద్యార్థులకు 63 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి హేమలత తెలిపారు. పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

## నృసింహుడి హుండీ ఆదాయం రూ. 66.02 లక్షలు

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించగా రూ.66,02,628 ఆదాయం సమకూరింది.డిసెంబర్ 30, 2025 నుండి 21 మార్చి 2025 వరకు 81 రోజులకు గాను ఇట్టి ఆదాయం సమకూరింది. అలాగే మిశ్రమ బంగారం 59 గ్రాములు, మిశ్రమ వెండి 8 కిలోల 400 గ్రాములు సమకూరాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ కరీంనగర్ సహాయ కమిషనర్ సుప్రియ, దేవాలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

బీర్పూర్ ప్రభాతవార్త:

వ్యవసాయ శాఖ బీర్పూర్ మండలం వారి ప్రకటన మహిళా రైతులకు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీ కరణ ఉప పథకం కింద రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయబడునని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. లబ్ధిదారుల ను మార్చి 25 తేదీలోగ ఎంపిక చేసి యంత్రాలు ఉపకరణాలు అందజేయబడినని తెలిపారు.ఈ పథకా నికి అప్లై చేసుకోవాలనుకునే మహిళా రైతుల నుండి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందనీ సన్న చిన్నకారు రైతులకు 40!!, ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 50!! రాయితీ లభించునని తెలిపారు.మండల స్థాయిలో రాయితీపై అందించే యంత్ర పరికరాలు బ్యాటరీ స్ప్రేయర్స్ 3,పవర్ స్ప్రేయర్స్ 3,రోటవేటర్స్ 1,కేజీ వీల్స్ /కల్టివేటర్/ డిస్క్ హ్యారో/ ఎం బి ప్లవ్ 2 ,డివిజన్ స్థాయిలో రాయితీపై అందించే యంత్ర పరికరాలు సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 4,బండ్ ఫార్మర్ 1,బ్రష్ కట్టర్ 1,పవర్ టిల్లర్ 1,జిల్లా స్థాయిలో రాయితీపై అందించే యంత్ర పరికరాలు ట్రాక్టర్ 3,పవర్ వీడర్ 2,స్ట్రా బేలర్ (గడ్డి కట్టలు కట్టు యంత్రం) 2,డ్రోన్స్ 1ఆసక్తి కలిగిన మహిళా రైతులు బీర్పూర్ మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో అప్లై చేసుకోగలర ని వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## పదోన్నతిపై వెళుతున్న అధికారికి ఘన సన్మానం

గొల్లపల్లి ప్రభాతవార్త :



పదోన్నతి పై బదిలీపై వెళ్తున్న అధికారికి విద్యుత్ సిబ్బంది ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు. గొల్లపెల్లి మండలంలోని చిల్వకోడూర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణరావు లైన్ ఇన్స్ పెక్టర్ గా పదోన్నతి పొంది బదిలీ పై పెగడపల్లి కి వెళుతున్న సందర్భంగా ఆయన ను విద్యుత్ ఏ ఈ అనిల్ కుమార్ ఘనంగా సన్మానించి వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఈ మాట్లాడుతూగత రెండు సంవత్సరాల నుంచి పలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపారని ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీరింగ్ మహేష్,లైన్ మెన్ రాజయ్య,శ్రీధర్,మల్లేశం, ఆదర్శ్,శ్రీనివాస్ రెడ్డి,బాపయ్య విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకాల వర్షం... ఆందోళనలో రైతాంగం

గొల్లపల్లి ప్రభాతవార్త :



వాతావరణ మార్పుల వల్ల గొల్లపల్లి మండలంలో అకాల వర్షం తోపాటు,పలు చోట్ల రాళ్ళ వర్షం కురిసింది.శుక్రవారం ఉరుములు, మెరుపులు,ఈదురుగాలులతో పలు చోట్ల రాళ్ళ వర్షం కురిసింది. మండలంలో పలుచోట్ల నువ్వు, మొక్కజొన్న పంట నేలకొరిగింది. ఈ సంవత్సరం వాతావరణ మార్పుల వల్ల మామిడి పూతలు సరిగా లేకపోవడం తో రైతులు ఇప్పటికే ఆందోళన చెందుతున్నారు దానికి తోడు శుక్రవారం కురిసిన అకాల వర్షానికి కాసిన కాయలు కూడా నేల రాలాయి .ఇంకా రెండు రోజులపాటు రాళ్ల తో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక చేయడంతో ఆకాల వర్శానికి కాసిన మామిడికాయ దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.పలు చోట్ల మామిడి కాయలు సైతం నేలరాలాయి వరి పంట పొట్టకు వచ్చి ఉండటం మొదలు వేసిన పొలాలు కొన్ని ప్రాంతాల్లో కోతకు వచ్చే దశలో ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలం లో శుక్రవారం రాత్రి తొమ్మిది గంటలకు భారీ వర్షం దంచి కొడుతుందటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు

## నృసింహాలయానికి రూ.90 వేల విలువగల ఊయల బహుకరుణ

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి ఇరువురు దాతలు రూ. 90 వేల విలువ గల కర్రతో తయారుచేసిన ఊయలను విరాళంగా అందించారు. దేవాలయం లోని అద్దాల మండపంలో గల స్వామివారి ఉత్సవమూర్తుల కోసం ఊయల అవసరం ఉండగా జగిత్యాల జిల్లా అటవీశాఖ అధికారి రవి ప్రసాద్ రూ. 50 వేలు విలువ చేసే కర్రను సమకూర్చగా , కరీంనగర్‌లోని శ్రీదేవి మ్యాచింగ్ సెంటర్ నిర్వాహకుడు తొడుపునూరి శ్రీనివాస్ రూ. 40 వేల వ్యయంతో ఊయలను తయారుచేయించారు.ఇట్టి ఊయలను స్వామి వారికోసం దేవాలయానికి బహుకరించారు.

## ఎస్ ఎంఏ ఎం స్కీమ్ కింద మహిళ రైతులకు రుణాలు

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ, బగ్గారం మండలం ..సబ్మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ (ఎస్ ఎంఏ ఎం) స్కీమ్ కింద మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు దరఖాస్తు చివరి తేదీ 24. మార్చ్ 2025. మంజూరు అయినవి. రైతులకు 50శాతం సబ్సిడీ, ఇతరులకి 40శాతం సబ్సిడీ.. బుగ్నార మండలానికి మంజూరు అయిన పనిముట్ల వివరాలు: బ్యాటరీ/మానువల్ ఆపరేటెడ్ స్ప్రేయర్ 3పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్ 3రొటవేటర్ 2డిస్క్ హ్యారో/ఎంబి ప్లో/కేజ్ వీల్స్/ కల్టివేటర్లు 2 కేవలం మహిళా రైతులు మాత్రమే అర్హులు దరఖాస్తు ఫారంతో జతపరచవలసినవి 1.పట్టదార్ పాస్ బుక్2.ఆధార్ కార్డు3.పాస్ పోర్టు సైజు ఫోటోగమనిక 1.దరఖాస్తు ఫారం మీసేవ లో దొరుకు తుంది.2.రైతువేదిక బుగ్గారం లో రేపు ఉదయం నుండి, 11:00 గంటల నుండి 2:00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది.

## ఈనెల 25న ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

వీణవంక, ప్రభాత వార్త:



గత ఆరు మాసాలుగా పంచాయితి కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఈనెల 25 న ఛలో హైదరాబాద్ ను పంచాయితి కార్మికులు విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని బేతిగల్ గ్రామంలో పంచాయితి కార్మికులతో కలిసి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పంచాయితి కార్మికులకు అన్యాయం జరిగిందని వివరించారు.

# ధర్మపురి వార్త

## ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలి

### సముద్రాల రమేష్ గుప్తా

ఎండపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తుతం నిర్వహిస్తున్న బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ కు బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు,గత పాలకులు నిరుపేద ఆర్య వైశ్యులను పట్టించుకోలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేద ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా కార్పొరేషన్ కు చైర్మన్ గా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ సోదరి కాల్వ సుజాతను చైర్మన్ గా నియమించడం అత్యంత అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నిరుపేద ఆర్యవైశ్యులంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ సర్కార్ కు రుణపడి ఉంటామని అన్నారు. అలాగే ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ కు ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని,రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుపేద ఆర్యవైశ్య యువకులకు ప్రాధాన్యత కల్పించి,ఆర్థిక ప్రోత్సాహం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 50 శాతం రాయితీ పై వ్యవసాయ పరికరాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

మహిళా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎస్ ఏం ఏ ఎం పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే వ్యవసాయ పరికరాలు 50 శాతం రాయితీపై అందుబాటులో ఉన్నాయని అవసరం ఉన్న మహిళా రైతులు సంబంధిత పత్రాలతో రైతు వేదిక లో అప్లై చేసుకోవాలని గొల్లపల్లి వ్యవసాయ అధికారి కరుణ తెలిపారు.అందుబాటులో ఉన్న పరికరాల వివరాలు 4 రోటావేటర్లు,5 కల్టివేటర్లు,8 పవర్ స్ప్రేయర్లు,8 హ్యాండ్ స్ప్రేయర్లు, గడ్డి కట్టే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని మహిళా రైతులకు ప్రాధాన్యత ఉంటుందని గొల్లపల్లి మండల రైతులు వ్యవసాయ పత్రాలతో రైతు వేదికలో ఈనెల 25వ తేదీలోగా అప్లై చేసుకోవాలని కోరారు.

## ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



పదవతరగతి పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి.గొల్లపల్లి మండల కేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాలు మోడల్ స్కూల్,బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేశారు.మండలానికి చెందిన 13 పాఠశాలకు చెందిన విద్యార్థులు 433 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని మండల విద్యాధికారి జమునాదేవి తెలిపారు.పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి రాము సందర్శించారు.మొదటి రోజు కావటంతో విద్యార్థులు ఉదయం 8 30 గంటల నుండే పరీక్షా కేంద్రాలకు వచ్చారు

# మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలి

**-ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు దృష్టి సారించాలి**
**-ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :



మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ..ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.ఎల్ఆర్ఎస్ పై సమీక్షి స్తూ ..రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించిన అభ్యర్థులకు క్రమబద్ధికరణ మంజూరు పత్రాలు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సూచించారు. రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా వస్తున్న నూతన లేఔట్ క్రమబద్ధికరణ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హత గల దరఖాస్తుల క్రమబదీకరణ చేపట్టాలని అన్నారు.రాబోయే వారం రోజులలో జిల్లాల్లో 100!! ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ప్రోసిడింగ్స్ జారీ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణాలు, నగరాల్లో ఎల్ఆర్ఎస్ చెల్లింపులు, మార్చి 31 లోపు కడితే వచ్చే 25!! రాయితీ పై ప్రజలకు వివరించేలా ప్రచారం కల్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ 2020 క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలించి అర్హత గల వారికి ఫీజు చెల్లింపు నోటీసులు జారీ చేయాలని, క్షేత్రస్థాయి పరిశీలన ఇరిగేషన్ నుంచి ఎన్.ఓ.సి జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజు తో పాటు ప్రో రాటా ఓపెన్ స్పేస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు.ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90!! రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10!! ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా ,మండలం ,గ్రామం, సర్వే నెంబర్ విస్తీర్ణం, లేఔట్ లోని మొత్తం ప్లాట్లు క్రయ ,విక్రయ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్లు సంవత్సరం వంటి అనేక వివరాలతో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25శాతం రాయితీ పొందాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా వాట్స్ అప్ గ్రూపులు తయారు చేసి ప్రతి దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ మదన్ మోహన్ టి పి ఓ శ్రీనివాస్ సంబంధి. అధికారులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ

**ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీపై ఒక నమ్మకం, భరోసా కలగాలి**
**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మొదల నుంచి చివరి వరకు ప్రయాణించే వారికి ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీపై ఒక నమ్మకం, భరోసా కలగాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బ్లాక్ స్పాట్ల వద్ద పోలీస్, ట్రాఫిక్ అధికారులు, ఇతర సంబందిత అధికారులతో కలిసి స్పాట్స్ సందర్శించి ప్రమాదాలకు సంబందించిన కారణాలు గుర్తించాలని, నివారణ మార్గాలను గుర్తించి పరిష్కార మార్గాల ఏర్పాటుకు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని జాతీయ రహదారి ఎన్‌హెచ్63, ఎన్‌హెచ్363, రాష్ట్ర రహదారి ఎస్‌హెచ్1, ఎస్‌హెచ్24,ఎస్‌హెచ్08, ఇతర రోడ్లలో 2022 నుండి 2024 వరకు జరిగిన ప్రమాదాల వివరాలు, చనిపోయిన వారి వివరాలు, ప్రమాదం గల కారణాలు, ప్రమాదాల నివారణ తీసుకొన్న చర్యలు, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, తదితర అంశాలపై ట్రాఫిక్ పోలీస్, సంబంధిత పోలీస్ స్టేషన్‌ల అధికారులతో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్‌లోని సమావేశ మంది రంలో రోడ్డు సేఫ్టీపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రాంతాలను, బ్లాక్ స్పాట్స్‌ను పవర్ గూగుల్ మ్యాపింగ్ ద్వారా సిపికి వివరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారులపై అవస రమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్‌లను ఏర్పాటు చేయాలని, కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు, జంక్షన్‌ల వద్ద, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జిబ్రా క్రాసింగ్, వైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ వైట్లు ఏర్పాటు చేయాలని సిపి సూచించారు. మీ మీ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలను సందర్శించాలని, ప్రతి విషయం తెలుసుకోవాలని, ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేయాలని, రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ ఉండాలని, సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రాముఖ్యత ఇవ్వాలని, నేర నియంత్రణలో ప్రధాన పాత్ర సీసీ కెమెరాలు పోషిస్తాయని, ప్రజలు రద్దీ ఉండే ప్రాంతాల్లో విసిబుల్ పోలీసింగ్ ఉండాలని, తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కాకుండా స్నాచింగ్, రాబరీ, గంజాయి అక్రమ రవాణాను, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించవచ్చని, డ్యూటీ సమయంలో సిబ్బంది, అధికారులు స్వీయ రక్షణ పాటిస్తూ , జాగ్రత్తలు తీసుకొని విధులు నిర్వహించాలి అని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఎసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, రామగుండం ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఐటీసీ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, సిసి హరీష్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం... అపార నష్టం

**- కొనరావుపేట మండలంలో భారీ వర్షం- పలు గ్రామాల్లో వడగళ్ల వాన - రైతులకు తీవ్ర నష్టం**

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలో అకాల వర్షం కురిసి అపార నష్టాన్ని తెచ్చిపెట్టింది. మండలంలోని రెండు గ్రామాల్లో వడగళ్ల వాన పడి రైతన్నకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా మేఘావృతం అయ్యి భారీ ఈదురుగాలులు వీచాయి. వేసవి కావడం అప్పటి వరకు సూర్యుని తీవ్రతతో ఎంతో వేడి ఉండి ఒక్కసారిగా మబ్బులు కమ్ముకోవడం, ఈదురు గాలులు వీయడంతో ఒక్కసారిగా అంతా చల్ల బడింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం గంటకు పైగా మండలంలో కురిసింది. మండలంలోని వట్టిమల్ల, అజ్మీర తండా, భూక్యరెడ్డి తండా, నిమ్మపల్లి గ్రామాల్లో ఏకంగా వడగళ్ల వాన కురిసింది. వడగళ్ల వానతో రైతుల పంటలు దెబ్బతిని తీవ్ర నష్టం వాటిల్లింది. అకాల వర్షం రైతుల కంట కన్నీరు పెట్టించింది. నష్ట పోయిన పంటలను అధికారులను అంఛనా వేసి, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్న ముక్తకంఠంతో కోరుతున్నాడు.



## పదవ తరగతి పబ్లిక్ పరీక్ష
# కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్ మరియు పురానణి పేట ప్రభుత్వ హై స్కూల్ కోరుట్ల పట్టణంలోని ఎస్ ఎఫ్ ఎస్ ప్రైవేట్ హై స్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రలను లను శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.జిల్లాలో మొత్తం 11,855 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు అని వీరి కోసం 67 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, జిల్లా విద్యా శాఖ అధికారి రాము, ఎమ్మార్వో రామ్మోహన్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు కాంగ్రెస్
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- బీసీ బిల్లు ఆమోదం పట్ల సంబరాలు**
**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ రావు**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రకారం ఇచ్చిన ప్రతి హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోద ముద్ర వేసిన సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ నేతలు సంబరాలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి,తదితర ముఖ్య నేతలతో కూడిన ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం జువ్వాడి భవన్ నుంచి పాత బస్టాండ్ వరకుకాంగ్రెస్ శ్రేణులు వాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ..విద్యా, ఉద్యోగ నియామకాల్లో, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోద ముద్ర వేసిందన్నారు.తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, సీఎం రేవంత్ రెడ్డి బీసీల రిజర్వేషన్ల పెంపునకు కృషి చేశారని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారని, తాము బాధ్యతలు చేపట్టగానే 4 ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టామని అన్నారు. బీసీ రిజర్వేషన్లు 37 శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపితే దాన్ని ఉపసంహరించుకుని 42 శాతం పెంచేందుకు కొత్త ప్రతిపాదన పంపిస్తున్నామని తెలిపారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,సేవా దళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజ్జరపు శ్రీనివాస్, యామ రాజయ్య, మార్గం గంగాధర్, మర్రి సహదేవ్,తుమ్మనపల్లి రాంప్రసాద్,జెట్టి లక్ష్మణ్, పిప్పేర రాజేష్, ఎండీ రజాక్,చిలివేరి దిలీప్ గౌడ్, పన్నాల మాధవ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, పల్లికొండ ప్రవీణ్, ఎండీ రైసొద్దిన్, వెల్ముల శ్రీనివాస్, వకీల్,బావు శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన రూరల్ ఏసిపి శుభం ప్రకాష్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ రూరల్ పోలీస్ డివిజన్ పరిధిలోని కరీంనగర్ రూరల్ మండలం దుర్షేడు, కొత్తపల్లి మండలం రేకుర్తిలోని ప్యారడైస్ పాఠశాలలో కొనసాగుతున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాలను కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ నగ్రాలా శుక్రవారం సందర్శించారు.పదవ తరగతి పరీక్షలు కొనసాగుతున్న కేంద్రాల వద్ద ఏప్రిల్ 04వ తేదీ వరకు 163 బిఎన్ఎన్ఎస్ (2023) (భారతీయ నాగరిక సురక్ష సంహిత) సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు.పరీక్షలు కొనసాగుతున్న కేంద్రం వద్ద నుండి



500 మీటర్ల దూరం వరకు ఇద్దరుకు మించి గుమికూడి ఉండరాదని పేర్కొన్నారు. పరీక్షా సమయంలో పరిసర ప్రాంతాల్లోని ఇంటర్నెట్ కేంద్రాలు, జిరాక్స్ షాపులు మూసి ఉంచాలని చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి తో పాటుగా కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## వేగురుపల్లిలో శుక్రవారం సభ

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా డిఆర్డిఓ పీడీ శ్రీధర్, డిఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సబిత



కుమారి,ఎమ్ఎల్ హెచ్పి డా. స్వప్న,పాల్గొన్ని మహిళలు, బాలింతలు,గర్భిణీలకు పోషకాహారం వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారంతీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. ప్రభుత్వం గర్భిని బాలింతలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు, గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించుకోవాలన్నారు. పిల్లలను అంగన్వాడీ పాఠశాలకు పంపించాలన్నారు.అలాగే బాలికల పట్ల వివక్షత చూపరాదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని,అబార్షన్ చేయించుకోవాలని ఒత్తిడి చేస్తే హెల్ప్ లైన్ నెంబర్ 1098 నెంబర్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు..బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు, మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్లైన్ 1098, వృద్ధుల హెల్ప్ లైన్ 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, ఉపయోగించుకోవాలని తెలిపారు అదే విధంగా మహిళలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలని తెలియజేశారు.వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందిస్తున్న ఆరోగ్య మహిళా సేవలను వినియోగించుకోవలన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ రమాదేవి, శ్రీలత, అంగన్వాడి టీచర్లు దాసరి మమత, బత్తిని మంజుల, ఏఎన్ఎంలు శిరీష,మరియా,సఖి కోఆర్డినేటర్స్ డిహెచ్ఈడబ్ల్యూ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్, పోషన్ అభియాన్ కోర్డినేటర్స్,, ఆశాలు,గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి ఒకరికి గాయాలు

శంకరపట్నం, ప్రభాతవా

మ్తండలంలోని జాతీయ రహదారి పైన శుక్రవారం ద్విచక్ర వాహనమును ఢీకొట్టిన లారీ వివరాల లోనికి వెళితే వరంగల్ నుండి కరీంనగర్ వైపు వెళుతున్న లారీ, కేశవపట్నం నుండి మక్త గ్రామానికి మోటార్ సైకిల్ పై వెళుతున్న షేక్ అజీమ్ (35) మరియు అతని కుమారుడు అబ్దుల్ రెహమాన్ (10) లను ఢీకొట్టింది. లారీ అతి వేగంగా జాగ్రత్త డ్రైవర్ వాహనాన్ని నడపడం వలన ఈ ప్రమాదం జరిగింది స్థానికులు తెలిపారు. షేక్ అజీమ్ మరియు అతని కుమారుడు అబ్దుల్ రెహమాన్ ఇద్దరూ సంఘటనా స్థలంలోనే మరణించారు.రోడ్డు పక్కన ఉన్న మాందాడి శ్రీనివాస్ రెడ్డి (35) కి కుడి భుజం మరియు కుడి కాలుకు గాయాలయ్యాయి. స్థానికులు 108కి ఫోన్ చేశారు. సిబ్బంది (ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలట్ గోపికృష్ణ) సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడైన మాందాడి శ్రీనివాస్ రెడ్డికి ప్రథమ చికిత్స అందించి మృతదేహాలను అంబులెన్స్ లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 50 శాతం రాయతీపై వ్యవసాయ పనిముట్లు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలంలోని మహిళా రైతులందరకి వ్యవసాయ యాంత్రీ కరణలో భాగంగా ఎస్ ఎం ఏ ఎం పథకం ద్వారా 50శాతం రాయతీపై మహిళా రైతులకు మాత్రమే ఈ క్రింది పనిముట్లు అందుబాటులో ఉన్నట్లు శుక్రవారం రోజున విలేకరుల సమావేశం లో మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు తెలిపారు. వీరు మాట్లాడుతూ ఇందులో భాగంగా బ్యాటరీ స్ప్రేయర్స్,పవర్ స్ప్రేయర్స్ ,రోటోవాటర్స్ ,ఎంబీ ప్లాఫ్ (కల్టివేటర్స్)కేజ్ వీల్స్ అందుబాటులో ఉన్నట్లు వారు తెలిపారు. ఇట్టి వ్యవసాయ పనిముట్లు పొందగోరు మహిళా రైతులుదరఖాస్తు పత్రము, ,భూమి పాసుబుక్ ,ఆధార్ కార్డు,ట్రాక్టర్ ఆర్సీ (ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు) అందజేయాలని కోరారు. ఆసక్తిగల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తులు మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం లో అందజేయాలని మండల వ్యవసాయ అధికారి కోరుతున్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో మంచి ఫలితాలు సాధించిన గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

శాతవాహన యూనివర్సిటి గురువారం ప్రకటించిన డిగ్రీ ఒకటవ, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు డివిజన్ స్థాయిలో మంచి ఫలితాలను సాధించారు. బిజెడ్సీ విభాగంలో సకినపల్లి జ్యోతి 8.7 జిపిఏ సాధించి డివిజన్ మొదటి స్థానంలో నిలిచారు. అదే విధంగా మిగతా విద్యార్థులు బీకాం విభాగానికి సంబంధించి 8.73 జిపిఏ, ఎంపిసిఎస్ విభాగానికి సంబంధించి 8.5 జిపిఏ, బీకాం విభాగానికి సంబంధించి 8.4 జిపిఏ 8.0 జిపిఏ లతో పాటుగా అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించడం జరిగిందని ప్రిన్సిపల్ సర్దన కుమారస్వామి తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతంలో ఉండేటువంటి విద్యార్థిని, విద్యార్థులకు సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించడం మా ప్రత్యేకత అని, కేవలం ఫీజు రియింబర్స్మెంట్ తో ఉచిత విద్యను అందిస్తున్న కళాశాల మాది అని, దీనిని జమ్మికుంట పరిసర ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ ముష్క వీర రాజు, అధ్యాపకులు రాగ శ్రీ, అంజిబాబు, రమేష్, చంద్రయ్య, కరుణ సాగర్, మధుకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మండల రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షులుగా భాస్కర్

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం రోజున మండల కేంద్రం లో ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి సుజాత, ఉపాధ్యక్షులుగా బోయిన చంద్రయ్య, కోశాధికారిగా రావుల మనోహర్, ప్రచార కార్యదర్శిగా జువ్వాజి రాములు ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఇట్టి ఎన్నికల కార్యక్రమం లో దేశిని జ్యోతి, మోరే మనమ్మ, గాజుల కమల, పీచు అరుణ, ఒంటెల రజిత, గట్టు మధు, ఇనుకొండ పాపయ్య, హరీష్, దోనపాటి రజిత, అందె బుచ్చి రాజమ్మ, కాటం నరసయ్య తదితరులు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గంకు సంఘం సభ్యులు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తాళ్లపల్లి భాస్కర్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సంక్షేమానికి పాటుపడతానని, అందరికి అందుబాటులో ఉండి నిరంతరం సేవల్ని అందిస్తానని, నా మీద నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్న డీలర్లకు కృతజ్ఞతలు తెలిపారు.



## క్రమశిక్షణతో విద్యార్థులు మెలగాలి

### -- ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో కిట్సోజెన్ - 25 ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము చదువుకుంటున్నప్పుడే ఉత్తమ




క్రమశిక్షణను, అంకితభావమును అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఒక వ్యక్తి యొక్క పరిపూర్ణ వికాసం, పూర్ణ వ్యక్తిత్వము కలుగుతుందని, తల్లిదండ్రుల పట్ల, తోటి విద్యార్థుల పట్ల సమాజం పట్ల వినయ విధేయతలు కలిగి ఉండాలని అన్నారు. మారుతున్న సాంకేతిక సమాజంలో కంప్యూటర్, ఇంటర్నెట్, మొబైల్ మొదలగు సాధనంల వలన విద్యార్థులు తమ విలువైన సమయాన్ని కోల్పోయి చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థి అతను తమ యొక్క జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకొని తదనుగుణముగా కష్టపడాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కొత్త పరికరాలను కనుగొని మానవ జీవితంలో మరింత సుఖమంతం చేయాలని అన్నారు. ఇతర నేరాలతో పాటు ప్రస్తుతము సమాజంలో సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నదని, సైబర్ నేరాల బారిన ఉన్నత విద్యావంతులు కూడా బలి అవుతున్నారని, అందువలన విద్యార్థులు కొత్త, కొత్త సాంకేతిక పరిజ్ఞానం కనుగొని సైబర్ నేరాలను అరికట్టే విధముగా కృషి చేయాలని, సమాజానికి అవసరమైన కొత్త కొత్త కంప్యూటర్ అప్లికేషన్లను కనుగొనాలని అన్నారు. కళాశాల చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ సాంకేతిక విద్యార్థులు విషయ పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ నేర్చుకొని సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు చేయాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు తాము చదువుతున్న విషయ పరిజ్ఞానమును ఆచరణలో పెట్టినచో సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రాజెక్టులు చేయవచ్చని, విద్యార్థి తాను నేర్చుకున్న విషయాన్ని వృధాగా పోనీయద్దని, విద్యార్థి యొక్క సమయము చాలా విలువైనదని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య మాట్లాడుతూ సాంకేతిక విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానమును, తమ సాంప్రదాయమును, ఐక్యతను కాపాడుకొనుటను ఎప్పుడు దృష్టిలో పెట్టుకోవాలని, వాటిని మరిచిపోవద్దని, సమాజమునకు మంచి చేయుటకు ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, డాక్టర్ సునీత, రాజు, అభిరామ్, సింధుజ, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 650 ఏళ్ల కమలాపూర్ గడిని కాపాడండి

### -- భూకబ్జా దారులపై గ్రామస్తుల నిరసన

కమలాపూర్, ప్రభాత వార్త:

650 ఏళ్ల పురాతన దొరోరి గడిని కాపాడాలని హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గ్రామస్థులు డిమాండ్ చేశారు. భూకబ్జాదారులు ఈ గడిని అక్రమంగా తమదిగా ప్రకటించుకుని, రియల్ ఎస్టేట్ వ్యాపార నిమిత్తం కూల్చివేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గ్రామస్థులు ఈ గడిని కాపాడుకోవడానికి శుక్రవారం భారీ ఎత్తున నిరసన చేపట్టారు. చారిత్రక వారసత్వ కట్టడాన్ని కాపాడాలని, అక్రమంగా ధ్వంసం చేయాలనుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ గడి కేవలం చారిత్రక ప్రదేశం మాత్రమే కాదు, ఈ గడి సమ్మక్క - సాం ˘లమ్మ దేవతల పవిత్ర స్థలమని నిరసనకారులు తెలిపారు. ఈ ప్రాంతంలో దసరా ఉత్సవాలు ఈ గడి నుండి ప్రారంభమవుతాయి. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని భూకబ్జాదారులను నిలువరిస్తే మంచిదని హెచ్చరించారు. ప్రభుత్వం చర్య తీసుకోవడంలో విఫలమైతే, వారు తమ నిరసనలను తీవ్ర తరం చేస్తారని గ్రామస్తులు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, పోలీసు అధికారులు ల్యాండ్ కబ్జాదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనకు అన్ని వర్గాలకు చెందిన నాయకులు, యువత, గ్రామానికి చెందిన మహిళలు హాజరయ్యారు.



# కొత్త ఓటర్లు నమోదు చేసుకోవాలి

**కరీంనగర్,ప్రభాతవార్త:**

18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్లు లక్షి ్మ కిరణ్, ప్రఫుల్ దేశాయి తెలిపారు. ఓటర్ నమోదు కార్యక్రమం గురించి నియోజకవర్గానికి చెందిన



వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశాన్ని అదనపు కలెక్టర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ఓటర్ నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకొనువారు, తప్పుల సవరణ చేసుకొనేవారు, డబుల్ ఓటర్ నమోదు సవరణ చేసుకొనేవారు, స్థల మార్పిడి చేసుకొను వారు, చనిపోయిన వారి ఓటు తొలగింపుకు సంబంధించి ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8 ఫారాలు ఉపయోగించాల్సి ఉంటుందని,ఆన్ లైన్ ద్వార నమోదు చేసుకోవచ్చని వారు తెలిపారు.ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో వెంకటేశ్వర్లు కరీంనగర్ ఆర్డిఓ కే.మహేశ్వర్,ఏవో సుధాకర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సిరాజ్ హుస్సేన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి న్నాపల్లి శ్రీనివాస్, సిపిఐ పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కల్యాడపు ఆగయ్య, బి ఎస్ పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమద్ భాగవత సప్తాహ మహోత్సవం

**మానకొండూరు ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా భాగవత సప్తాహ మహోత్సవం కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. అభినవశుఖ, పురాణ వాచస్పతి, శ్రీమాన్ శ్రీ నంబి వేణుగోపాల చారి ప్రవచనామృతం సాగింది.. నేటి నుండి 28వ తేదీ వరకు ఉదయం 9



గంటల నుండి 12 గంటల వరకు,తిరిగి సాయంత్రం నాలుగు గంటల నుండి 7 గంటల వరకు ఈ ప్రవచనం కార్యక్రమం కొనసాగుతుందని వైదిక నిర్వాహకులు జ్యోతిష్య వాస్తు పండితులు నమిలకొండ రమణాచార్యులు తెలిపారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తజన బృందం భాగవత కథ మృతాన్ని శ్రావణం చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వారం రోజులపాటు తీర్థ ప్రసాదం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగపెల్లి సావిత్రమ్మ రమేష్ రావు రేణుక, రాంగోపాలరావు వర్షా పండితులు రామకృష్ణమాచార్యులు, వినయ్ స్వామి, బ్రహ్మశ్రీ రామ శర్మ,నమిలకొండ రఘు రామాచార్యులు, పండితులు పాల్గొన్నారు.

# స్వయం సమృద్ధి సాధనే వికసిత్ భారత్ లక్ష్యం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

స్వయం సమృద్ధి సాధనే వికసిత భారత్ లక్ష ్యమని, కర్షకులు కార్మికులు పారిశ్రామికవేత్తలు యువత విద్యార్థులు , భారతదేశంలోని ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషిచేసి 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్పు చేయడానికి కృషి చేయాలని ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రామకృష్ణ పిలుపునిచ్చారు.శుక్రవారం కరీంనగర్ లోని శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో




కరీంనగర్, భూపాలపల్లి ఉమ్మడి జిల్లాల రెండు రోజుల వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య రామకృష్ణ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జమిలి ఎన్నికలు భారతదేశంలో ఎన్నికల నిర్వహణ ఖర్చులను తగ్గించడంతోపాటు అధికారుల యొక్క పని భారాన్ని తగ్గించి ఓటింగ్ శాతాన్ని పెంచడం ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రధాన పాత్ర వహిస్తుందని ఉద్ఘాటించారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులలోనీ సృజనాత్మక శక్తులను వెలికితీయాలన్నారు. పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఎంసిఆర్ ఎచ్ఆర్డీ రిసోర్స్ పర్సన్ సంతోష్ మాట్లాడుతూ దేశంలో మానవ వనరులకు కొదవ లేదన్నారు. సరియైన దిశలో వినియోగించుకుంటే దేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు.వికసిత్ భారత్ రెండు జిల్లాల నోడల్ సమన్వయకర్త ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ మాట్లాడుతూ కరీంనగర్, భూపాలపల్లి జిల్లాలలోని వివిధ డిగ్రీ కళాశాలల నుండి సుమారు 150 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా అందులో నుండి 10 మంది విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ , టి. రాజయ్య , అటానమస్ కోఆర్డినేటర్ వంగళ శ్రీనివాస్, పరీక్షల నియంత్రణాధికారి టి. శ్రీనివాస్ స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ మల్లారం శ్రీనివాసరెడ్డి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కాంపల్లి అర్జున్ ,డాక్టర్ రాజేశం, డాక్టర్ పడాల తిరుపతి ,డాక్టర్ రాపర్తి శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానకొండూరులో అకాల వర్షం..

### రైతన్నలు ఆందోళన...

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూరు మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం తో వ్యవసాయ పంట పొలాలు తీవ్రంగా నష్టం చేకూరుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు ఆరుగాలం పాటు కష్టపడి రైతులు పండించిన వరి పంట ఈదురు గాలులు అకాల వర్షానికి పంట నేల నేలపాలు అవుతుందని రైతులు దిగులు చెందుతున్నారు. పంట సాగు కోసం నాలుగు మాసాలుగా కష్టపడి సాగు చేస్తే పంటకు రోగాలు చెంది రైతులు దిగులు పడుతుంటే అకాల వర్షా కారణంగా పంట లు మరింత నష్టం చేకూరుతుందని లబోదిబోమంటూ రైతులు మొరపెట్టుకుంటున్నారు. ఈసారి పలు గ్రామాలలో రైతులు మేల్ ఫిమేల్ సీడ్ విత్తనాలను సాగు చేసేందుకు రైతులు మొగ్గు చూపారు. మేల్ ఫిమేల్ పంట పూత దశలో వర్షం పడడంతో పంట నేలపాలు అవ్వడమే కాకుండా తీవ్ర నష్టం జరగనుందని రైతులు ఆరోపిస్తున్నారు.

# ఐదుగురు ఎస్ఐల బదిలీలు బాధ్యతలు స్వీకరించిన అధికారులు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కమిషనరేట్ పరిధిలో ఐదుగురు ఎస్ఐలకు స్థాన చలనం కల్పిస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు వెలుపడ్డాయి. రామడుగు ఎస్సై శేఖర్, గంగాధర ఎస్ఐ నరేందర్ రెడ్డి లను కమిషనరేట్ కార్యాలయానికి అటాచ్డ్ చేయగా వారి స్థానంలో రామడుగు ఎస్సైగా రాజు, గంగాధర ఎస్ఐగా వంశీకృష్ణ , చొప్పదండి ఎస్ఐగా ప్రస్తుతం ట్రాఫిక్ లో పనిచేస్తున్న ఏం సురేందర్ కు పోస్టింగ్ కల్పించారు. శుక్రవారం విధుల్లో చేరిన ముగ్గురు ఎస్సైలు బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమిషనర్ గౌస్ ఆలం ను మర్యాదపూర్వకంగా కలిశారు.







# బడ్జెట్ లో కరీంనగర్ కు దాదాపు 800 కోట్లు కేటాయింపు

### గంగుల బద్దలు కొట్టాల్సింది

### కేసీఆర్ ఫామ్ హౌస్ గేట్లను

### బిఆర్ఎస్ ప్రభుత్వంలో పింక్ చొక్కాలకే పథకాలు వర్తించాయి,

### సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో కరీంనగర్ కు దాదాపు ఎనిమిది వందల కోట్లు కేటాయించినప్పటికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.శుక్రవారం ఆర్అండ్ బి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కు 179 కోట్లు,శాతవాహన యూనివర్సిటీకి 35 కోట్లు,వరంగల్ కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్స్ కు 41 కోట్లు శ్రీపాద ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ కు 548 కోట్లు కేటాయించడం



జరిగిందన్నారు. మానేర్ రివర్ ఫ్రంట్ కు గతంలో కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు కాలేదని అందుకే కేటాయించలేదని గంగుల కమలాకర్ కళ్లున్న కబోదిలాగా మాట్లాడుతున్నారని విమర్శించారు.కరీంనగర్ రూరల్ మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీళ్లిచ్చే విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నామని గతంలో తాగునీటికి సాగు నీటికి ప్రజలు ఇబ్బందులు పడ్డప్పుడు మేము ధర్నాలు చేసినా పట్టించుకోలేదన్నారు. కరీంనగర్ లో త్రాగు నీటికి ఇబ్బంది కలిగి పంప్ హౌస్ లో బూస్టర్లకు కూడా నీళ్ల అందని పరిస్థితి ఉంటే మున్సిపల్ ముందు ధర్నాలు చేశామని ఆరోజు పట్టించుకోని గంగుల, ఇప్పుడు ఆ అవసరం ఏర్పడకున్నా విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.స్మార్ట్ సిటీ పనులలో అవినీతి,కేబుల్ బ్రిడ్జి ప్రారంభించిన నెలకే అప్రోచ్ రోడ్డు కుంగడం,కేబుల్ బ్రిడ్జి కి ఆరు కోట్లతో పెట్టిన డైనమిక్ లైట్లు పనిచేయకపోవడం,సుందరీకరణ పేరుతో కోట్లు ఖర్చు చేయడం ఇవన్నీ మీవల్లే సాధ్యమైందని ఆరోపించారు.గతంలో పింక్ చొక్కా వాళ్ళకే బిసి బంధు,దళిత బంధు ఇచ్చారని, ఇప్పుడు రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన వారందరికీ రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి మంత్రులు శ్రీధర్ బాబు,ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ నిరంతరం కృషి చేస్తున్నారని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు..ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,కాంరెడ్డి రాంరెడ్డి,స్వామి గౌడ్,దన్న సింగ్,ఆర్ష మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,దండి రవీందర్,కీర్తి కుమార్,పెద్దిగారి తిరుపతి,మామిడి సత్యనారాయణ రెడ్డి,అనిల్ కుమార్, హనీఫ్, సాయిరాం,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలు నిరశపరచిన బడ్జెట్.

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్...

**మానకొండూర్, ప్రభాతవార్త:**

20252026 సంవత్సరం సంబంధించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రూ. మూడు లక్షల ఐదు కోట్లు రూపాయల బడ్జెట్ నిరుపేదలు తీవ్ర నిరాశను కలిగించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా మహిళలకు రు.2500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయడంలో ఊసే లేదన్నారు. ఇండ్ల నిర్మాణానికి బడ్జెట్లో ప్రభుత్వం నిర్మిస్తామన్న రూ.4 లక్షల 50 వేల ఇండ్లకు, రూ.8 వేల కోట్లు కేటాయించడం మాత్రం సరిపోవు అని ప్రభుత్వ లెక్కల ప్రకారం 22 వేల కోట్లు కేటాయిస్తేనే పూర్తి



స్థాయిలో ఇండ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీకి రాష్ట్ర ప్రభుత్వం వాటాగా పది శాతం నిధులు కేటాయించాలన్నారు. ఉపాధి హామీకి నయా పైసా కూడా కేటాయించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందన్నారు.